సాక్షి 24|7

కర్నూలు

శుక్రవారం 5-1-2018

నీలకంఠేశ్వర ఉత్సవమూర్తిని మహారథంపైకి తీసుకెళ్తున్న దృశ్యం



హరోంహర

- ముగ్ధ మనోహరం.. ముక్కంటి మహా రథోత్సవం
- భక్తజనసంద్రమైన ఎమ్మిగనూరు
- రెండు లక్షలకు పైగా తరలివచ్చిన భక్తులు
- కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు నుంచి కూడా రాక

ఎమ్మిగనూరులో నీలకంఠేశ్వర స్వామి రథోత్సవానికి హాజరైన అశేషభక్త జనవాహిని



ఎమ్మిగనూరు:

'హరోంహర..భక్తజన సంరక్షకా..' అంటూ భక్తజనులు ముక్కంటిని ముక్తకంఠంతో స్మరిస్తున్న వేళ.. వేదపండితుల వేద మంత్రోచ్ఛారణ.. మంగళవాయిద్యాల నడుమ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహారథోత్సవం అంగ రంగ వైభవంగా సాగింది. ఎమ్మిగనూరులోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 5.50 నుంచి 6.27 గంటల వరకు మహా రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం భక్తజనసంద్రమైంది. దాదాపు రెండు లక్షల మంది తరలివచ్చారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా స్వామి వారి ఆలయంలో

మిగతా 2లో

డిపాజి'ధర్'

- ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లుపై ఖాతాదారుల సందేహాలు
- కొందరు డిపాజిట్లు వెనక్కి తీసుకుంటున్న వైనం
- బిల్లును వ్యతిరేకిస్తున్న బ్యాంక్ యూనియన్‌లు
- ఇప్పటికిప్పుడు ఇబ్బందులు లేవంటున్న విశ్లేషకులు
- నగదు ఉపసంహరణతో పెరుగుతున్న ఇబ్బందులు

వివరాలు 3లో

'ఆశ'లకు నిరాశ

- లెప్రసీ నిధులకు బ్రేక్
- క్యాంపెయిన్ పూర్తయినా అందని పారితోషికం

వివరాలు 16లో

కొత్తపేట..గుండెకోత



మంగమ్మ మృతదేహాన్ని అంబులెన్స్ నుంచి దించుతున్న కొత్తపేట వాసులు

- ఏడుగురి మృతితో తల్లడిల్లిన గ్రామం
- విషాదం నుంచి తేరుకోని స్థానికులు
- ఎవరిని కదిపినా కన్నీటిధారలే

వివరాలు 7లో



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజాసంకల్పయాత్రలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి

'అక్షరం'పై నిర్లక్ష్యం

- ప్రారంభంకాని 8వ విడత సాక్షర భారత్
- ఉందా.. ఎత్తేశారా..?
- తొలగని సందిగ్ధత
- ఆందోళనలో నిరక్షరాస్య వయోజనులు

కోవెలకుంట్ల: నిరక్షరాస్య వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అమలు చేస్తున్న సాక్షరభారత్ పథకం సమస్యల్లో కొట్టుమిట్టాడుతోంది. ఏడో విడత కార్యక్రమం గత ఏడాది ఆగస్టు నెలాఖరు నాటికే ముగిసింది. ఇప్పటి వరకు ఎనిమిదో విడత ప్రారంభం కాకపోవడంతో పథకం కొనసాగుతుందా లేదా అన్న సందిగ్ధం నెలకొంది. జిల్లాలోని 53 మండలాల పరిధిలో 889 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కో గ్రామానికి ఇద్దరు గ్రామస్థాయి కో– ఆర్డినేటర్లను నియమించారు. వీరి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో 18 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్య వయోజనులకు చదువు నేర్పించాల్సి ఉంది.

జిల్లాలో 3.11 లక్షల మందికి సర్టిఫికెట్లు..

నిరక్షరాస్యులను గుర్తించి సాక్షర భారత్ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు గంటల చొప్పున అభ్యాసకుల వీలును బట్టి చదువు నేరి్పంచాల్సి ఉంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వయోజన విద్యాకేంద్రాలను నిర్వహించాల్సి ఉంది. అభ్యాసకులకు చదవటం, రాయడం నేర్పించి సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉంది. జిల్లాలో ఇప్పటి వరకు ఏడు విడతల కార్యక్రమం పూర్తి కాగా.. 3.11 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది మూడో తరగతి తత్సమాన సర్టిఫికేట్, గ్రేడ్–2 కింద 5 వేల మందికి ఐదో తరగతి తత్సమాన సర్టిఫికెట్లు అందజేశారు.



కోవెలకుంట్ల మండలంలో తెరుచుకోని వయోజన విద్యాకేంద్రం

సర్వేకే పరిమితం

ఎనిమిదో విడత సాక్షర భారత్ కార్యక్రమం నిరక్షరాస్య వయోజనులను గుర్తించే సర్వేకే పరిమితం అయినట్లు తెలుస్తోంది. సాక్షర భారత్‌కు పేరు మార్చి మరింత పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మొదట్లో ఆదేశాలు వచ్చాయి. ఇందుకు సంబంధింది ముందుగా వీసీఓలు ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలు, ఆ కుటుంబంలోని నిరక్షరాస్య వయోజనులను గుర్తించి నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు గ్రామాల్లో గత ఏడాది అక్టోబర్ నెల నుంచి సర్వే కొనసాగుతోంది. సర్వే పూర్తి కాకపోవడం.. కొత్త పథకం అమలు కాకపోవడం తదితర కారణాలతో సాక్షరభారత్ పథకం కొనసాగుతోందా లేదా అన్న సందిగ్ధత ప్రజల్లో నెలకొంది. గత మూడు నెలల నుంచి సర్వే కార్యక్రమం మినహా సాక్షర భారత్‌కు సంబంధించి ఏ ఒక్క కార్యక్రమం నిర్వహించకపోవడంతో చాలా గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాలు మూత పడ్డాయి.

'జూనియర్'లను మరిచారు!

- సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు
- జూనియర్ అసిసెంట్ల సీనియారిటీ జాబితాలో జాప్యం

కర్నూలు(అర్బన్): జిల్లాపరిషత్ పరిధిలో పదోన్నతుల పంచాయితీ కొనసాగుతోంది. మూడు నెలల క్రితం అర్హులైన 10 మంది సూపరింటెండెంట్లకు ఎంపీడీఓలుగా, 10 మంది సీనియర్ అసిస్టెంట్లకు సూపరెంటెండెంట్లుగా పదోన్నతులు కల్పించారు. అయితే అశ్రద్ధ జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించడంలో చూపడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాపరిషత్ పరిధిలో 250 మంది జూనియర్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరి సీనియారిటీ జాబితా ప్రతి ఏడాదీ రూపొందించాల్సి ఉంది. ఇలా చేస్తే నోషనల్ ప్రకారం అందరికీ పదోన్నతులు దక్కుతాయి. అయితే 2002 నుంచి ఆ ఊసే మరిచారు. 2009లో వచ్చిన వరదల్లో జెడ్పీలోని రికార్డులు మొత్తం తడిసిపోవడం ..తిరిగి ఎస్‌ఆర్‌లు తెప్పించుకొని సీనియారిటీ రూపొందించడంలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. కారుణ్య నియామకం కింద ఉద్యోగంలో చేరిన కొందరు జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడం కోసమే సీనియారిటీ జాబితా తయారు చేయడం లేదని తెలుస్తోంది. ఈ విషయంపై జెడ్పీ సీఈఓ బీఆర్ ఈశ్వర్ మాట్లాడుతూ... పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే సీనియారిటీ జాబితా రూపొందించేలా చర్యలు చేపడతామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

జాతీయ హాకీ పోటీలకు కర్నూలు క్రీడాకారుడు

కర్నూలు (టౌన్) : జాతీయ స్థాయి హాకీ పోటీలకు కర్నూలు క్రీడాకారుడు ఎంపికయ్యాడు. ఈనెల 7 నుంచి 17 వరకు మణిపూర్‌లో నిర్వహిస్తున్న 8వ హాకీ ఇండియా సీనియర్ జాతీయ హాకీ చాంపియన్‌షిప్‌కు కర్నూలుకు చెందిన ఎం.నాగేంద్ర ఎంపికైనట్లు హాకీ సంఘం జిల్లా కార్యదర్శి డి. సుధీర్ గురువారం తెలిపారు. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన నాగేంద్రను హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ స్థాయికి ఎంపిక చేశామన్నారు.

హరోంహర

▶ మొదటి పేజీ తరువాయి

నీలకంఠుడికి పురోహితులు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం తేరు బజార్ వరకు ఉత్సవమూర్తి అయిన ముక్కంటిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. తేరుబజారులో స్వామి వారిని పీఠంపై ఆశీనులను చేసి.. హోమం నిర్వహించారు. పూర్ణకుంభంతో స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. హోమం చుట్టూ స్వామి వారిని ప్రదక్షిణ చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని మహారథంపై అధిష్టింపజేసి.. భక్తజనాన్ని హారతితో ఆశీర్వదింపజేశారు. ఆ తర్వాత రథోత్సవానికి పురోహితులు ఆరంభం పలికారు. భక్తజనులు హరనామస్మరణ గావిస్తుండగా.. మహారథం ముందుకు సాగింది. మహారథంపై స్వామి వారి ఊరేగింపును కళ్లారా చూసి భక్తులు తరించారు. ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, కేఈ శ్యాంబాబులు మొదటిసారిగా రథం తాడులాగి.. మొక్కు తీర్చుకొన్నారు. అలాగే రథాన్ని లాగి స్వామివారి కృప పొందాలని భక్తులు పోటీపడ్డారు. శ్రీ మార్కండేయస్వామి ఆలయం వరకు ర థయాత్రను సాగించి.. అక్కడ మార్కండేయస్వామి వారికి విశిష్టపూజలు నిర్వహించారు. అనంతరం మహారథాన్ని యథాస్థానానికి లాగి ఉత్సవానికి ముగింపు పలికారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల నుంచి కూడా భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పురోహితులు నిర్వహించిన విశిష్ట పూజాఘట్టాలు, నందికోళ్ల సేవ, మంగళవాయిద్యాల సుస్వరాలు, గొరవయ్యల నృత్యాలు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు పూజా కార్యక్రమాన్ని, రథోత్సవాన్ని తిలకించేందుకుగాను మూడు ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు.



భారీ బందోబస్తు : రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్, ఎమ్మిగనూరు సీఐ జి.ప్రసాద్, పట్టణ ఎస్ఐ హరిప్రసాద్ నేతృత్వంలో దాదాపు 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఇంటెలిజెన్స్ డీఎస్పీ వంశీధర్‌గౌడ్ నిఘా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రథోత్సవంలో ప్రముఖులు

రథోత్సవానికి కర్నూలు ఎంపీ బుట్టా రేణుక, కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్ దంపతులు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, బీజేపీ నియోజకవర్గ నాయకులు కేఆర్ మురహరి రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు వై.రుద్రగౌడ్, ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రాలయం మాజీ ఎంపీపీ సీతారామిరెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ అధ్యక్షులు బీటీ నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన నాయకులు వై.ధరణీధర్ రెడ్డి, రెడ్డి పురుషోత్తంరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు పార్థసారథిరెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ సాయసరస్వతి, మున్సిపల్ వైస్ చైర్మన్ వైపీఎం కొండయ్యచౌదరి, ఎంపీపీ వాల్మీకి శంకరయ్య, వైఎస్సార్‌సీపీ నేత రెడ్డి పురుషోత్తంరెడ్డి, ఆలయ ధర్మకర్త నీలకంఠప్ప నాగరాజు, ఈఓ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

తూకంలో తేడావస్తే చట్టపరమైన చర్యలు

– జిల్లా వ్యాప్తంగా రేషన్‌షాపులపై దాడులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): తూకంలో తేడా వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ జె.మహమ్మద్ పేర్కొన్నారు. ఆ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎం.గోపికృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ చౌకధరల దుకాణాలపై జిల్లా వ్యాప్తంగా ఏకకాలం దాడులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ జె.మహమ్మద్ సిబ్బందితో వెళ్లి బేతంచెర్లలోని రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఒకటి నుంచి మూడు కేజీల మేరకు బియ్యం తక్కువ తూకం వేస్తుండటంతో ఐదు కేసులు నమోదు చేసి రూ. 25 వేల అపరాధ రుసుం విధించారు. అలాగే నంద్యాల ఇన్‌స్పెక్టర్ కుమార్ బృందం గడివేముల మండలంలోని రేషన్ షాపులను తనిఖీ చేసి రెండు కేసులు నమోదు చేశారు. దాడుల్లో సహాయ సిబ్బంది వెంకటేశ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ సర్వేయర్లకు నియామక పత్రాలు

కర్నూలు(అగ్రికల్చర్): ఏపీపీఎస్సీ ద్వారా జిల్లాకు కేటాయించిన 21 మంది డిప్యూటీ సర్వేయర్లకు జిల్లా సర్వే ఏడీ చెన్నయ్య నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న రోజుల్లో భూముల సర్వే, సబ్ డివిజన్ సమస్యలు తగ్గుతాయన్నారు. కొత్తగా వచ్చిన డిప్యూటీ సర్వేయర్లకు ఆరు నెలల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం పోస్టింగ్‌లు ఇస్తామని పేర్కొన్నారు. జిల్లా సర్వేయర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

డిపాజిడర్



- ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లుపై భయాందోళనలు
- కొందరులు డిపాజిట్‌లు వెనక్కి తీసుకుంటున్న వైనం
- బిల్లును వ్యతిరేకిస్తున్న బ్యాంక్ యూనియన్‌లు
- ఇప్పటికిప్పుడు ఇబ్బందులు లేవంటున్న విశ్లేషకులు
- నగదు ఉపసంహరణతో పెరుగుతున్న ఇబ్బందులు



కర్నూలు(అగ్రికల్చర్):

కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకు రాబోతున్న ఎఫ్‌ఆర్‌డీఐ (ఫైనాన్సియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్)బిల్లుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బిల్లులో ఏముందో, అమలవుతుందో లేదో కూడా తెలియకుండానే ఖాతాదారులు బ్యాంకుల్లోని తమ డిపాజిట్లు వెనక్కి తీసుకునేందుకు ఎగబడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో జిల్లాలో రూ.300 కోట్ల డిపాజిట్లను వెనక్కి తీసుకున్నారంటే ప్రజల్లో భయం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. ఉపసంహరణలు పెరుగుతుండటంతో బ్యాంకుల్లో నగదు కొరత తీవ్రం అవుతోంది.

అనేక సందేహాలు..

బ్యాంకుల్లో డిపాజిట్లకు ఇప్పటికిప్పుడు వచ్చే ఇబ్బందులు ఏమీ లేకపోయినప్పటికీ ప్రజల్లో ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో బ్యాంకులకు కొత్త డిపాజిట్లు రావడం బాగా తగ్గిపోయింది. ప్రస్తుతానికి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపినా రానున్న రోజుల్లో దానిని ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లును అన్ని బ్యాంక్ యూనియన్లు వ్యతిరేకిస్తున్నాయి. బిల్లును తెస్తే నిరవధిక సమ్మెకు వెళతామని ఇప్పటికే హెచ్చరించాయి. కోటి మంది సంతకాలతో స్పీకర్‌కు మెమోరాండం పంపేందుకు సిద్ధం అవుతున్నాయి. కార్పొరేట్ సంస్థలు బ్యాంక్‌లకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేస్తున్నాయి. వాటిని రికవరీ చేయకుండా ప్రజల డిపాజిట్‌లకు ముప్పు వాటిల్లే చర్యలను అంగీకరించేది లేదని బ్యాంక్ యూనియన్‌లు స్పష్టం చేస్తున్నాయి.

బిల్లు వస్తే ఏమవుతుందంటే..

ఇప్పటి వరకు బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లకు కేంద్ర ప్రభుత్వ రక్షణ ఉంది. ఏదైనా కారణం వల్ల నష్టపోతే ఆ బ్యాంకులకు కేంద్రం చేయూత నిస్తుంది. అవి కోలుకోవడానికి ప్రత్యేక నిధులు కూడా ఇస్తుంది. దీనినే బెయిలవుట్‌గా వ్యవహరిస్తారు. కేంద్రం ప్రస్తుతం తీసుకు వస్తున్న బిల్లును బెయిలిన్‌గా పేర్కొంటారు. ఇందులో బ్యాంకులు నష్టపోతే కేంద్రం ఎటువంటి చేయూత ఇవ్వదు. బ్యాంకులు తమ దగ్గర ఉన్న డిపాజిట్‌ల సొమ్మును వినియోగించుకోవచ్చు. ఇందువల్ల డిపాజిటర్లకు అవసరమొచ్చినపుడు డబ్బు తీసుకునే అవకాశం ఉండదు. అయితే వాడుకున్న డిపాజిట్లకు సంబంధించి బ్యాంకులు బాండ్లు ఇవ్వాలి. బ్యాంకులు కోలుకున్న తర్వాత డిపాజిటర్లకు వడ్డీతో సహా డిపాజిట్లు చెల్లించాల్సి ఉంది. బ్యాంకులు కోలుకోలేకపోతే డిపాజిట్లు వెనక్కి ఇచ్చే అవకాశాలు లేవు. దీనిని బ్యాంక్‌ల యూనియన్‌లు, ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.

బ్లాక్ అవుతున్న పెద్ద నోట్లు....

ప్రస్తుతం రూ.2000 నోట్లు బ్లాక్ అవుతున్నాయి. అనేక మంది వీటిని లాకర్లలో పెడుతున్నట్లు సమాచారం. ఎక్కడికక్కడ పెద్ద నోట్లు లాకర్లకు చేరుతుండటం, ఆర్‌బీఐ నుంచి ఇవి రాకపోవడంతో సర్క్యులేషన్ తగ్గుతోంది. నగదు ఉపసంహరణలో పలు బ్యాంకులు రూ.100, 50 నోట్లు ఇస్తున్నాయి. వీటి ఎక్కడ పెట్టుకోవాలి... పెద్ద నోట్లు ఇవ్వండని ఖాతాదారులు వాదనకు దిగుతున్నారు.

ఆందోళన అవసరం లేదు



ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లు వల్ల ఇప్పటికిప్పుడు డిపాజిట్లకు వాటిల్లే నష్టం ఏమీ లేదు. అయితే కేంద్రం ఈ బిల్లును తెస్తే మేం నిరవధిక సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతానికి దివాలా తీసే బ్యాంకులు ఏవీ లేవు. డిపాజిటర్లకు నష్టం జరిగే చర్యలను మా యూనియన్‌లు అంగీకరించబోవు.

– నాగరాజు, ఏఐబీఈఏ, జిల్లా కార్యదర్శి

నమ్మకం సన్నగిల్లే ప్రమాదం



బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటే భయం ఉండదు అనే పరిస్థితి ఇంతవరకు ఉండింది. ఎఫ్‌ఆర్‌డీఐ వల్ల బ్యాంకులపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఏర్పడింది. ప్రయివేట్ సెక్టారులోని బ్యాంకులు ఇప్పటికే ఐపీ పెడుతున్నాయి. కొత్త విధానంతో పబ్లిక్ సెక్టారు బ్యాంకులు కూడా దివాలా పేరుతో ప్రజల డిపాజిట్‌లను స్వాహా చేసే ప్రమాదం ఉంది.

– ఏవీ హరీష్‌కుమార్, కర్నూలు

మంత్రి అఖిలప్రియ ఇలాకాలో కులవివక్ష

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రుద్రవరం(ఆళ్లగడ్డ): రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ ఇలాకాలో నేటికీ కులవివక్షత కొనసాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. గురువారం నక్కలదిన్నె గ్రామాన్ని ఆయన సందర్శించారు. దళితుల సామూహిక గ్రామ బహిష్కరణకు సంబంధించిన వివరాలను ఆ గ్రామ దళితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దళితులను సాంఘికంగా వెలివేయడం దారుణమన్నారు. ఈ ఘటనపై మంత్రి అఖిలప్రియ మాట్లాడకపోవడం, ఇప్పటి వరకు గ్రామాన్ని సందర్శించకపోవడం బాధాకరమన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు గ్రామాన్ని సందర్శించినప్పటికీ దళితులను పనులకు పిలవకపోవడం, నిత్యావసర సరుకులు ఇవ్వకపోడం కొనసాగుతూనే ఉందన్నారు. సమావేశంలో రాష్ట్ర రిజర్వేషన్ పోరాట పరిరక్షణ సమితి అధ్యక్షుడు న్యాయవాది డాక్టర్ బాలస్వామి, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు భీమలింగప్ప, సీపీఐ నాయకులు బాబాపకృద్దీన్, ప్రసాద్, కొమ్ముభాస్కర్, విద్యార్థిసంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆస్పరిలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

ఆస్పరి: అభివృద్ధి పేరుతో సీఎం చంద్రబాబునాయుడు..ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఆస్పరిలో గురువారం.. సీపీఐ తాలూకా 10వ మహా సభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం గురించి సీఎం చంద్రబాబు నాయుడు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప అక్కడ చేసిందేమీ లేదన్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి రూ.43వేల కోట్లు అప్పు తెచ్చి ఏం చేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర విభజనానంతరం ఏపీకి రావాల్సిన హక్కుల కోసం పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలు నోరుమెదపడం లేదన్నారు. వీపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం

– అధికారులపై ఆదోని ఎమ్మెల్యే మండిపాటు



కేడీసీఎంఎస్ అధికారి శంకర్‌ను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి

ఆదోని: రైతులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకునేది లేదని ఆయిల్‌ఫెడ్, కేడీసీఎంఎస్ అధికారులపై ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి మండి పడ్డారు. గురువారం అయిల్‌ఫెడ్ కేంద్రం వద్ద వేరుశనగ కొనుగోళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. తాము అమ్ముకున్న దిగుబడులు తూకాలు పూర్తయినా లారీలకు ఎత్తి పంపేంత వరకు తమనే కాపలాగా ఉంచారని పలువురు రైతులు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పక్షం రోజులుగా యార్డులోనే ఉన్నా సరుకు కొనుగోలు చేయలేదని మరికొందరు వాపోయారు. రైతుల ఇబ్బందులు విన్న ఎమ్మెల్యే చలించిపోయారు. అమ్ముకున్న తరువాత కూడా సరకుకు రైతులను కాపలాగా పెట్టడం ఏమిటి అని కేడీసీఎంఎస్ అధికారి శంకర్‌ను ప్రశ్నించారు. ఆయన సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. అన్ని విధాలుగా చితికిపోయిన రైతులను అధికారులు కూడా ఇబ్బంది పెట్టడం సహించరానిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయిల్‌ఫెడ్ కేంద్రం ద్వారా కొనుగోలు ప్రారంభించి ఇన్ని రోజుల అయినా గోదాములు లేక పోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే ఫోన్‌లో ఆయిల్‌ఫెడ్ అధికారి అంకిరెడ్డిని ఎమ్మెల్యే సంప్రదించారు. రైతులను ఇబ్బందుల పాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులో గోదాములు అద్దెకు తీసుకుని దిగుబడుల తరలింపునకు గురువారం ఐదు లారీలు ఏర్పాటు చేశామని, శుక్రవారం నుంచి లారీల సంఖ్యను మూడింతలు పెంచుతామని అయిల్‌ఫెడ్ అధికారి ఎమ్మెల్యేకు తెలిపారు. దిగుబడులు అమ్ముకున్న రోజు పట్టి(పేమెంట్) అడిగితే కమీషన్ ఏజెంట్లు నెల వడ్డీ పట్టుకుంటున్నారని కొంత మంది రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కరించాలని ప్రత్యేక శ్రేణి కార్యదర్శి లావణ్యకు సూచించారు. తరువాత మార్కెట్ యార్డు, ఇస్కాన్ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న సబ్సిడీ భోజనశాలకు వచ్చి రైతులతో కలిసి భోజనం రుచి చూశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు చంద్రకాంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, మునిస్వామి, ఈరన్న, మహేష్, రాముడు, జజారప్ప, ఈరన్న తదితరులు ఉన్నారు.

పత్తికొండలో వ్యక్తిపై కత్తితో దాడి

పత్తికొండ రూరల్ : పట్టణ సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద ఓ వ్యక్తిపై దుండగులు కత్తితో దాడి చేసి గాయపరచారు. ఈ ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పత్తికొండకు చెందిన రైతు వి.నెట్టెన్న..గుంతకల్లు నుంచి బయలుదేరి హోసూరు బస్టాండులో దిగి బహిర్భూమికి వెళ్లాడు. ఆ సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి కత్తి చూపించి నోట్లోకి గుడ్డలు కుక్కి బైక్‌పై ఎక్కమని బెదిరించారు. ప్రాణభయంతో బైక్ ఎక్కిన నెట్టెన్నను హంద్రీ–నీవా కాలువ వద్దకు పిలుచుకుని అతని వద్ద డబ్బులు ఉన్నాయా లేదా అని ప్రశ్నించారు. కేవలం రూ.300 మాత్రమే ఉన్నాయని చెప్పడంతో కోపోద్రిక్తులై కత్తితో యదపై కత్తితో గాటు వేసి దుండగులు పరారయ్యారు. సమీపంలోని వ్యక్తులు సమాచారం అందించడంతో బాధితున్ని స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యమందించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. వ్యక్తిపై దాడి ఎందుకోసం చేశారో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి చేరుకుని సీఐ విక్రమసింహ, ఎస్‌ఐ మధుసూదన్‌రావులు దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఎస్ రద్దే లక్ష్యం

- 9న చేపట్టే ఆందోళనలను విజయవంతం చేద్దాం
- జేఏసీ చైర్మన్ వీసీహెచ్ వెంగళరెడ్డి

కర్నూలు(అగ్రికల్చర్):కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దే తమ లక్ష్యమని జిల్లా నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ వీసీహెచ్ వెంగళరెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని పశుసంవర్ధకశాఖ సమావేశ మందిరంలో జేఏసీ సమావేశం వెంగళరెడ్డి ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ సాధన సమితికి 30 మందితో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు అయింది. స్టీరింగ్ కమిటీ కన్వీనర్‌గా వెంగళరెడ్డి ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే ఏకైక డిమాండ్‌తో ఈ నెల 9న కలెక్టరేట్, అన్ని తాలూకా కేంద్రాల్లో నిర్వహించే ధర్నాలను ఉద్యోగ, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. 9వ తేదీ జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించి ధర్నాలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ కార్యదర్శి జవహర్‌లాల్, యుటీఎఫ్, ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ, ఎస్‌టీయూ తదితర ఉపాధ్యాయ సంఘాల నేతలు, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఉర్దూ విద్యకు మహర్దశ

- జిల్లాలో 58 ఉర్దూ ప్రైమరీ స్కూళ్లు అప్‌గ్రేడ్
- నేటి నుంచి 6,7,8 తరగతులు ప్రారంభం



అప్‌గ్రేడ్ అయిన బనగానపల్లె మండల పరిషత్ ఉర్దూ స్కూల్

కర్నూలు సిటీ:

ఉర్దూ విద్యకు మంచి రోజులు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నతానికి మారనున్నాయి. గతేడాది నవంబరు నెలలో జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఉర్దూ స్కూళ్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పిస్తామని హెచ్‌ఎంల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో 220 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా మార్చనున్నారు. జిల్లాలో 58 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు అప్‌గ్రేడ్ కానున్నాయి. ఆయా స్కూళ్లకు అదనంగా మూడు తరగతి గదులు, మూడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు(ఫిజికల్ సైన్సు, బయోలాజికల్ సైన్సు, సోషల్ స్టడీస్)లను కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేయనుంది. ఈ పోస్టులను ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న టీచర్లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు.1986 సంవత్సరం తరువాత మొదటి సారి ఉర్దూ టీచర్లకు పదోన్నతులు కల్పించడం, స్కూళ్ల స్థాయి పెంచడంపై ఉర్దూ టీచర్ల సంఘం, టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉర్దూ మాధ్యమానికి మంచి రోజులు...!

జిల్లాలో 227 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు 30, ఉన్నత పాఠశాలలు 30(ప్రభుత్వం స్కూల్స్–04, ఎయిడెడ్ స్కూల్స్–04, మున్సిపల్ స్కూల్స్–04, జడ్పీ యాజమాన్యంలో 18) ఉన్నాయి. ప్రాథమిక విద్య ఉర్దూలో చదివిన తరువాత ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల చదువులు చదివేందుకు తగ్గట్టు పాఠశాలలు లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు బడి మానేశారు. దేశ వ్యాప్తంగా ఉర్దూ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల సర్వశిక్ష అభియాన్ అధికారుల ద్వారా, డీఈఓల నుంచి సమాచారాన్ని సేకరించారు. ఈ సమయంలో జిల్లాలో 58 పాఠశాలలకు చెందిన ప్రాధానోపాధ్యాయులు స్కూళ్ల స్థాయి పెంచితే విద్యార్థుల సంఖ్యను పెంచుతామని హామీని తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు ప్రస్తుతం 169 మంది ఉర్దూ మాధ్యమంలో చదివి మధ్యలోనే చదువులు మానేసిన వారిని కూడా అధికారులు గుర్తించారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండానే ప్రతి స్కూల్‌కు మూడు అదనపు తరగతులు(ఓక్కో గది 8లక్షలు), మూడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేశారు.

ఉర్దూ విద్య అభివృద్ధి చెందుతుంది



ఉర్దూ మాధ్యమాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి ఉర్దూ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం. దీని వల్ల అప్‌గ్రేడ్ అయ్యే స్కూళ్లకు మూడు అదనపు తరగతి గదులు, మూడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి. ప్రైమరీ స్కూళ్ల తరువాత హైస్కూల్స్ అందుబాటులో లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ప్రైమరీ చదువుతోనే స్వస్తి చెబుతున్నారు. మరి కొంత మంది తప్పని పరిస్థితిలో తెలుగు మీడియంలో చేరి ఇబ్బందులు పడుతున్నారు. **– పి.అబ్దుల్ వహీద్, హెచ్‌ఎం, బనగానపల్లె మండల పరిషత్ ఉర్దూ స్కూల్**

మరో 5 స్కూళ్లను కూడా అప్‌గ్రేడ్ చేయాలి.



ఉర్దూ పాఠశాలల్లో అత్యధిక ప్రైమరీ పాఠశాలలు ఉండేది కర్నూలు జిల్లాలోనే. అయితే ప్రాథమిక విద్య తరువాత పై చదువులు చదివేందుకు స్కూల్స్ అందుబాటులో లేవు. ఈ కారణంగా ముస్లిం పిల్లలు ప్రైమరీ విద్యకే పరిమితం అవుతున్నారు. గతంలో విద్యార్థుల సంఖ్య అధారంగా ఉర్దూ స్కూళ్లను మూత వేయాలని చూశారు. అయితే మా సంఘం దీనిపై పోరాటాలు చేసి, టీచర్లు ఎక్కువగా ఉన్న చోటు నుంచి తక్కువగా ఉన్న స్కూళ్ల హేతుబద్ధీకరించాలని సూచించాం. ప్రస్తుతం 58 స్కూళ్లతో పాటు మరో 5 స్కూళ్లను కూడా అప్‌గ్రేడ్ చేయాలి. **– ఎం.దాదాపీర్, ఏపీ ఉర్దూ టీచర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ**

అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలలను ఈ నెల 5వ తేది నుంచే 6,7,8 తరగతులను ప్రారంభించనున్నారు.

భవిష్యం



మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.

మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(జిల్లా పరిషత్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(శుక్రవారం) ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీ రోగులకు చికిత్స చేస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంటు ప్రొఫెసర్లు, పీజీవైద్యులు రోగులకుసేవలు అందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	ఇక్బాల్ హుసేన్
14	జనరల్ సర్జరీ	జిలాని
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రాంప్రసాద్
27	చెవి, ముక్కుగొంతు(ఈఎన్‌టీ)	శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాధులు)	శ్రీనివాసులు
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	ఎండోక్రైనాలజి(థైరాయిడ్,షుగర్)	పి. శ్రీనివాసులు
11.	కార్డియాలజి(గుండెజబ్బులు)	పి. చంద్రశేఖర్
24.	పీడియాట్రిక్ సర్జరీ(చిన్నపిల్లల శస్త్రచికిత్సలు)	వీరాస్వామి
26.	యురాలజి(మూత్రాశయవ్యాధులు)	సీతారామయ్య

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 1,608	రూ. 4,209
ఆముదం	రూ. 3,468	రూ. 3,851
ఉల్లి	రూ. 1,900	రూ. 3,760
వట్టి మిర్చి	రూ. 1,050	రూ. 8,450
శనగలు	రూ. 4,119	రూ. 4,200
కందులు	రూ. 3,618	రూ. 4,362
మొక్కజొన్న	రూ. 1,225	రూ. 1,239
వాము	రూ.6,120	రూ.10,099

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పత్తి	రూ. 3600	రూ. 5296
వేరుశనగ	రూ. 2111	రూ. 3970
పొద్దుతిరుగుడు	రూ. 2771	రూ. 2861
ఆముదాలు	రూ. 3339	రూ. 3918

ఆదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699
ఫోన్: 08512–252620

తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు –ఖాళీ లేవు
రూ.500 గదులు –ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ –ఖాళీ లేవు
వసంతోత్సవం –ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

కర్నూలు వాతావరణం
గరిష్టం కనిష్టం
30.8°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2




మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్



స్టార్ మూవీస్
ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే


రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099

దళిత నాయకుల ధర్నా



కర్నూలు(న్యూసిటీ): పూణె జిల్లా భీమా కోరగావ్ గ్రామంలో దళిత నేతలను స్మరించుకున్నందుకు దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాల వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల నాయకులు గురువారం కలెక్టరేట్ మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు మాట్లాడుతూ 200 ఏళ్ల క్రితం అంటరానితనానికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడమే దళితుల నేరంగా భావించి దాడి చేశారన్నారు. ధర్నాలో కేవీపీఎస్, డీవైఎఫ్ఐ నాయకులు విజయ్, నరసింహులు, రామకృష్ణ, టి.పి.శీలన్న, సోగరాజు, మునెయ్య, ఎన్.మాధవస్వామి పాల్గొన్నారు.

క్రీడా మైదానాలను పరిశుభ్రంగా ఉంచుదాం



గ్రౌండ్ పరిశుభ్రత పనుల్లో ఐజీ మహ్మద్ ఇక్బాల్

కర్నూలు సీక్యాంప్: పాఠశాలల క్రీడా మైదానాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు బాధ్యతగా తీసుకోవాలని రాయలసీమ ఐజీ మహ్మద్ ఇగ్బాల్ కోరారు. గార్గేయపురం జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో ఐజీ ఆధ్వర్యంలో 15 రోజులుగా పరిశుభ్రత పనులు కొనసాగుతున్నాయి. గురువారం ఐజీ స్వయంగా పరిశుభ్రత పనుల్లో పాల్గొన్నారు. గ్రామీణ విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, ఈ క్రమంలో క్రీడా మైదానాలను అందుబాటులోకి తెస్తే మరింతగా రాణిస్తారని తెలిపారు. గార్గేయపురం గ్రౌండ్‌ను పూర్తిగా శుభ్రపరిచి విద్యార్థులకు అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రామశేషయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులకు సీఐటీయూ మద్దతు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు సీఐటీయూ నాయకులు గురువారం మద్దతు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, నారాయణ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డుల న్యాయసమ్మతమైన డిమాండ్లు నెరవేర్చడంలో ఆసుపత్రి అధికారులు విఫలమయ్యారన్నారు. వారి పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ప్రభాకర్, కిట్టు, ఈశ్వర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారికి తిరుప్పావై వడసేవ

- మాలే బాలయ్య సత్రంలో వైభవంగా వేడుకలు
- గోదా విష్ణు సహస్ర నామ మండలి ఆధ్వర్యంలో కార్యక్రమం



స్వామి రూపంలో వడలతో నైవేద్యం పెట్టిన దృశ్యం

కర్నూలు(న్యూసిటీ):

పాతనగరంలోని మాలే బాలయ్య సత్రంలో గురువారం ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసస్వామికి తిరుప్పావైవడ సేవ నిర్వహించారు. గోదా విష్ణు సహస్ర నామమండలి ఆధ్వర్యంలో ధనుర్మాసంలో భాగంగా విష్వక్సేనారాధన, వాసుదేవ, పుణ్యాహవచనం, రక్షబంధనధారణ కార్యక్రమాలు జరిపారు. తిరుమల వేద పాఠశాల నుంచి వచ్చిన పండితులు ఎన్. అనంత్‌కుమార్, శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ తిరుమల తరహాలోనే స్వామికి తిరుప్పావైవడ సేవ చేశామన్నారు. పురోహితులు సురేష్‌శర్మ, గోదా విష్ణు సహస్ర నామమండలి అధ్యక్షుడు మారం నాగరాజుగుప్త, వేముల జనార్ధన్, లింగం రవికుమార్, పాలాది సుబ్రమణ్యం, కె. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీమ కరువు పట్టని పాలకులు



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

కర్నూలు(అర్బన్): ఓట్లు, సీట్ల కోసం అభివృద్ధి చెందిన కోస్తా గురించే తెలుగుదేశం పాలకులు ఆలోచిస్తున్నారు తప్ప కరువుకు నిలయమైన రాయలసీమ అభివృద్ధి, ఈ ప్రాంత ప్రజల సంక్షేమంపై శ్రద్ధ పెట్టడం లేదనిరాయలసీమ విద్యార్థి పోరాట సమితి అధ్యక్షుడు కె. రవికుమార్ ఆరోపించారు. స్థానిక ఆర్‌వీపీఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవులు, రాజకీయమే కేంద్ర బిందువుగా చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏకపక్షంగా అమరావతిని రాజధానిగా ప్రకటించిన పాలకులు కనీసం హైకోర్టునైనా కర్నూలులో ఏర్పాటు చేయక పోవడం సరికాదన్నారు. ఇదే తీరు కొనసాగితే ఉద్యమాలు తీవ్రతరమవుతాయని హెచ్చరించారు. వివిధ సంఘాల నాయకులు నవీన్‌కుమార్, అశోక్, జంపాల రవికుమార్, బాలు, విద్యాసాగర్, చిన్న సురేష్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు సన్మానం



కర్నూలు(అర్బన్): ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులుగా నియమితులైన జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్‌ను జెడ్పీ అధికారులు, ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక జెడ్పీలోని చైర్మన్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో సీఈఓ బీఆర్ ఈశ్వర్, డిప్యూటీ సీఈఓ డి ప్రతాపరెడ్డి, ఏఓ టీవీ భాస్కర్‌నాయుడు, కార్యాలయ ఉద్యోగులందరు హాజరయ్యారు. కేక్ కట్ చేసి చైర్మన్‌కు తినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ తనను కాలుష్య నియంత్రణ మండలి సభ్యులుగా నియమిస్తూ ఈ నెల 2న ప్రిన్సిపల్ సెక్రటరీ జి అనంతరాము జీఓ నెంబర్ 1ని జారీ చేశారన్నారు. మండలి చైర్మన్‌గా బీఎస్ఎస్ ప్రసాద్, సభ్యులుగా ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్లు, ఎండీలు ఏడుగురున్నారని, స్థానిక సంస్థలకు చెందిన ఐదుగురు సభ్యుల్లో తనకు అవకాశం కల్పించారన్నారు. నాన్ అఫీషియల్స్ నుంచి ముగ్గురిని ఎంపిక చేశారన్నారు.

‘ఆండ్రాయిడ్’పై వర్క్‌షాప్ ప్రారంభం



ఆండ్రాయిడ్ వర్క్‌షాప్‌నకు హాజరైన విద్యార్థులు

కర్నూలు(ఆర్‌యూ) : రాయలసీమ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఆండ్రాయిడ్ యాప్‌పై వర్క్‌షాప్ ప్రారంభమైనది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యురాలు ప్రభసంధ్య మాట్లాడుతూ..ఆండ్రాయిడ్‌లో నైపుణ్యత సాధిస్తే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ వి.విజయ్‌కుమార్, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, ఇతర కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

యోగా చైతన్య కేంద్రంతో ఆర్‌యూ ఒప్పందం



యోగా ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

కర్నూలు(ఆర్‌యూ): యోగా పరిశోధన కోసం రాయలసీమ యూనివర్సిటీ, యోగా చైతన్య కేంద్రం నంద్యాల వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం వైస్ చాన్స్‌లర్ నరసింహులు, రిజిస్ట్రార్ అమర్‌నాథ్, యోగా చైతన్య ట్రస్టు అధ్యక్షులు టి.ఎల్.నరసింహారావు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా సంస్థనే విద్యార్థులకు యోగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్‌యూ పరిధిలో యోగా శిక్షణ ఇవ్వడంమేకాకుండా.. పీజీ డిప్లొమా కోర్సు ప్రవేశపెడతారు. యోగా ట్రస్ట్ సెక్రటరీ దామోదర్ కుమార్‌రెడ్డి, భవనాసి వాసు, యోగా కో–ఆర్డినేటర్ కవిత, శిక్షకులు రాజశేఖర్, పీఆర్వో రమణయ్య పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

– జిల్లా పంచాయతీ అధికారిణి పార్వతి

కర్నూలు(అర్బన్): విధుల్లో అలసత్వం వహించే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారిణి బీ పార్వతి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొందరు కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని జిల్లా అధికారుల దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదులుంటే ఫోన్: 08518–277278 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

● రోడ్డు ఎప్పుడు వేస్తారు?

– బనగానపల్లె ఎమ్మెల్యేను నిలదీసిన విద్యార్థి



ఎమ్మెల్యే బీసీని నిలదీస్తున్న విద్యార్థి నాగరాజాచారి

అవుకు: తమ గ్రామానికి ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంపై ఓ విద్యార్థి ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డిని నిలదీశాడు. గురువారం మంగంపేట, అన్నవరం గ్రామాల్లో జన్మభూమి– మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. మంగంపేటలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. తమ గ్రామానికి రోడ్డు వేసిన తర్వాత వస్తానని చెప్పారని, అయితే ఇంత వరకూ రోడ్డు వేయలేదని, ఎప్పుడు వేస్తారని ఈ సందర్భంగా నాగరాజాచారి అనే విద్యార్థి ఎమ్మెల్యేను నిలదీశారు. విద్యార్థి తీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఓవర్‌హెడ్ ట్యాంకు, పాఠశాల అదనపు గదిని ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజలు వివిధ సమస్యలపై వినతులు అందించారు.

మూడో రోజూ అదే తీరు

- ‘జన్మభూమి’లో వెల్లువెత్తిన నిరసనలు
- ఫ్లై ఓవర్ కోసం పీకలబెట్ట వాసుల ఆందోళన
- గోసానిపల్లిలో రైతు ఆత్మహత్యాయత్నం

కర్నూలు(అగ్రికల్చర్):

జన్మభూమి కార్యక్రమం మూడో రోజు గురువారం..నిరసనలు, అసంతృప్తుల మధ్య కొనసాగింది. గురువారం 100 పంచాయతీలు, 28 వార్డుల్లో మొత్తంగా 128 జన్మభూమి సభలు జరిగాయి. డోన్, పాణ్యం, ఆళ్లగడ్డ, నంద్యాల, మంత్రాలయం తదితర మండలాల్లో సభలు నామమాత్రానికే పరిమితమయ్యాయి. పెద్ద కడుబూరు మండలం పీకలబెట్ట గ్రామంలో సభ జరగకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. కొన్నేళ్లుగా రైల్వే ట్రాక్‌తో ఇబ్బందులు పడుతున్నా.. ఫ్లై ఓవర్ నిర్మించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ అధికారులను నిలదీశారు. ఇంకా ఎంత మంది ప్రమాదాల్లో చనిపోవాలని ప్రశ్నించారు. గ్రామస్తుల ఆగ్రహంతో అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేలోపు ట్రాక్ విషయమై స్పష్టత ఇస్తామని సెట్కూరు సీఈఓ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రెవెన్యూ అధికారుల తీరుకు నిరసనగా డోన్ మండలం గోసానిపల్లి గ్రామంలో చిన్న రంగస్వామి అనే రైతు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. తన భూముల వివరాలు వెబ్‌ల్యాండ్ నుంచి ఎందుకు తొలగించారో చెప్పాలని ఈ రైతు పురుగుమందు డబ్బాతో వచ్చాడు. తరతరాల నుంచి సంక్రమించిన భూమి వివరాలను ఆన్‌లైన్ నుంచి తొలగించడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన సమస్యను పరిష్కరించకపోతే ఇక్కడే పురుగు మందుతాగి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. ఈ రైతు ఆందోళనకు పలువురు రైతులు మద్దతు తెలిపారు. చివరికి పోలీసులు వచ్చి పురుగు మందు డబ్బాను లాగివేశారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గూడూరులో జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాభాసాగా మరింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గత జన్మభూమిలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పరిష్కారం కాలేదని, అలాంటపుడు మళ్లీ ఎందుకని ప్రశ్నించారు. ఆలూరు మండలం పెద్ద హోతూరు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రైతులు వివిధ అంశాలపై అధికారులను నిలదీశారు. 2014కు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ ఇంతవరకు అందలేదని పేర్కొన్నారు. అధికారులు రైతులకు నచ్చచెప్పి కార్యక్రమాన్ని మమ అనిపించారు.



అధికారులను చుట్టుముట్టి నిలదీస్తున్న పీకలబెట్ట గ్రామస్తులు

30,683 ఫిర్యాదులు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : జిల్లా వ్యాప్తంగా మూడు రోజులనుంచి 378 జన్మభూమి గ్రామ సభలు నిర్వహించగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 30,683 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...11వ తేదీన మెగా లోన్ గ్రౌండింగ్‌లో భాగంగా 5,019 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నామన్నారు. ఈ విడత జన్మభూమిలో 30,263 మందవికి రేషన్‌కార్డులు, 31,164మందికి వడ్డీలేని రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు.

రుణమాఫీ పేరుతో దగా

● నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య

పాములపాడు: రుణమాఫీ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..రైతులను దగా చేశారని ఎమ్మెల్యే ఐజయ్య విమర్శించారు. గురువారం మండలంలోని ఇస్కాల, ఎర్రగూడూరు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. రుణమాఫీ అని చెప్పి మాట తప్పారని..బ్యాంకుల్లో రుణాలున్న రైతులకు నోటీసులు వస్తున్నాయని, జప్తుకు సిద్ధమవుతున్నారని, ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో అర్హులైన వారికి కాకుండా టీడీపీ నేతల అనుయాయులకు పథకాలు అమలు చేయిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ప్రజలందరికీ మేలు కలిగే నవరత్నాలు పథకాలు అమలు చేస్తామని వివరించారు. మార్కెట్ యార్డు చైర్మెన్ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దుష్యంతరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

– అధికారులకు కలెక్టర్ హెచ్చరిక



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కోసిగి: జన్మభూమి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదని అధికారులను జిల్లా కలెక్టర్ సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం కోసిగి పంచాయతీ కార్యాలయంలో 3 గంటలకు సీఎం చంద్రబాబు టీవీ సమావేశానికి హాజరైయ్యారు. కార్యక్రమానికి సమయానికి రాని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొనని పలువురు అధికారులను సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలకు జారీ చేశారు. కార్యక్రమంలో సెట్కూర్ సీఈఓ సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తురెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి, ఈఓపీఆర్డీ అయ్యన్న, సిబ్బంది పాల్గొన్నారు.

‘పులికనుమ’ నీరు అందించండి

పులికనుమ ప్రాజెక్ట్ నుంచి కోసిగి ప్రాంతానికి ప్రత్యేక తూము ఏర్పాటు చేసి తాగు, సాగునీటిని అందించాలని పులికనుమ తూము సాధన కమిటీ కన్వీనర్ రాముడు , గోపాల్, నాగరాజు, మల్లికార్జునలు.. కలెక్టర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. గురువారం కోసిగి మండలం వందగల్లు, అగసనూరు గ్రామాల్లో జన్మభూమి –మా ఊరు కార్యక్రమం నిర్వహించారు.

మందకృష్ణ అరెస్ట్ అప్రజాస్వామికం

ఆల్ ఇండియా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోల కళ్యాణ్ మాదిగ



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కర్నూలు సీక్యాంప్: మందకృష్ణను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆల్ ఇండియా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోళ కళ్యాణ్ మాదిగ అన్నారు. గురువారం అంబేడ్కర్ భవన్ ‌నుంచి రాజ్‌విహార్ సెంటర్ వరకు కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాదిగల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఆ మాటను మర్చిపోయాడన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగ అవుతానన్న చంద్రబాబు తన మాట నిలబెట్టుకోలేకపోయారన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పడిదెంపాడు వెంకటేశ్వర్లు, సూరి, కుమార్, విజయ్, సత్యమ్మ, మేరీ సంపత్‌కుమారి, బేబిరాధ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో దళితులపై నిత్యం దాడులు

– మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్

కర్నూలు సీక్యాంప్ : టీడీపీ పాలనలో దళితులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్ అన్నారు. దళితులపై దాడులు ఆపాలని గురువారం కలెక్టర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసి అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చాక దళితులపై దాడులు మరింత పెరిగిపోయాయన్నారు. గరగపర్రు, దేవరపల్లి, గొట్టిముక్కల, నక్కలదిన్నె వంటి గ్రామాలే కాకుండా రాష్ట్రంలో ఎన్నో గ్రామాల్లో దళితులు వివక్షకు గురౌతున్నారని వాపోయారు. రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో దళితుల సాంఘిక బహిష్కరణకు కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వివక్షకు గురైన దళితుల కుటుంబాలకు రెండు ఎకరాల భూమి, రుణ సౌకర్యం, ప్రత్యేక పాఠశాల, వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. మాల మాహానాడు నాయకులు మేకల దేవదాసు, కుందా వెంకటేశ్వర్లు, యాట ఓబులేసు, లక్ష్మయ్య, సభ్యులు, కుమార స్వామి పాల్గొన్నారు.

కొత్తపేట.. గుండెకోత

- ఏడుగురి మృతితో తల్లడిల్లిన గ్రామం
- విషాదం నుంచి తేరుకోని గ్రామస్తులు

ఇన్నాళ్లూ కళ్ల ముందు తిరుగాడిన వారు ఇక లేరని తెలిసి వారి గుండెలు బరువెక్కాయి. ఎన్నో ఊసులు చెప్పిన వారు ఇక రారన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. వలసెళ్లిన వారు శాశ్వతంగా దూరమయ్యారన్న కఠోర వాస్తవం వారిని విషాదంలోకి నెట్టింది.





అంబులెన్స్ రాకతో పరుగెడుతున్న జనం (ఇన్‌సెట్లో) ఓ ఇంటి వద్ద దిగాలుగా కూర్చున్న గ్రామస్తులు

ఆలూరు/హొళగుంద :

హొళగుంద మండలం కొత్తపేట గ్రామస్తులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురిని గుర్తు చేసుకుంటూ కుమిలిపోతున్నారు. బుధవారం ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామ సమీపంలోని కర్నూలు–బళ్లారి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన ఏడుగురు మృత్యువాత పడిన విషయం విదితమే. గురువారం గ్రామాన్ని 'సాక్షి' సందర్శించింది. ఏ వీధికెళ్లినా విషణ్ణవదనంలో ఉన్న ముఖాలే కనిపించాయి. ఎటు చూసినా మృతుల బంధువుల ఏడుపులే వినిపిస్తున్నాయి. జనమంతా ఒక్క చోట చేరడంతో పలు వీధులు నిర్మానుష్యంగా మారాయి. ఇలాంటి పరిస్థితి ఏ గ్రామానికీ రాకూడదని గ్రామస్తులు అంటున్నారు.

పెద్ద దిక్కును కోల్పోయాం...



మా అక్క మంగమ్మ చనిపోవడంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయాం. ఇక మాకు దిక్కెవరు? మాలాంటి పేదలపై దేవుడికి కరుణలేదు. – మారెమ్మ
(మృతురాలు మంగమ్మ చెల్లి)

ఈ ఘోరాన్ని ఊహించలేదు



ఇలాంటి ఘోరం జరుగుతుందని ఎన్నడూ ఊహించలేదు. నిరుపేదలపై దేవుడు కనికరం చూపలేదు. ఈ విషాదాన్ని ఎన్నటికీ మరువలేం.
– మల్లయ్య

దిక్కుతోచడం లేదు



మృతులందరూ నా సమీప బంధువులు. ఎప్పుడూ సరదాగా ఉండే వారు. ఇప్పుడు లేరంటే దిక్కుతోచడంలేదు. మృతులందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి.
– తిమ్మయ్య, గ్రామ సర్పంచ్

చర్చి దిమ్మె కూలి మహిళ మృతి



ఉసేనమ్మ (ఫైల్)

ఆలూరు: అరికెర గ్రామంలో చర్చి దిమ్మె కూలి ఓ మహిళ దుర్మరణం చెందింది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. హాలహర్వి మండలం విరుపాపురం గ్రామానికి చెందిన ఉసేనమ్మ (50) వారం రోజుల క్రితం తన కుమార్తె రత్నమ్మను చూసేందుకు అరికెర గ్రామానికి వచ్చింది. ఇంటి సమీపంలో చర్చి నిర్మిస్తున్నారని తెలియడంతో గురువారం పరిశీలించేందుకు వెళ్లింది. ఈక్రమంలో చర్చి సన్‌సైడ్‌పై వానరాలు దూకడంతో చర్చి దిమ్మె ఒక్కసారిగా కూలి ఆమెపై పడింది. తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్తతోపాటు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

'వృద్ధులకు ఆసరాగా ఉందాం'



మాట్లాడుతున్న లోక్ అదాలత్ జడ్జి సోమశేఖర్

కర్నూలు(లీగల్) : కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన వృద్ధులకు ఆసరాగా ఉందామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎ.సోమశేఖర్ ప్రజలకు సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక నిర్మల్ నగర్‌లోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఆస్తులుండి పిల్లల నిరాదరణకు గురైన వృద్ధులు ఆర్‌డీఓను సంప్రదిస్తే వారికి న్యాయం జరుగుతుందని వివరించారు. వృద్ధులకు ఏవైనా న్యాయ సమస్యలుంటే ప్యానల్ అడ్వొకేట్ పి.వెంకటేశ్వర్లును సంప్రదించాలని సూచించారు. న్యాయవాదులు బి.ఆదినారాయణరెడ్డి, పి.వెంకటేశ్వర్లు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నిర్మల మేరి పాల్గొన్నారు.

సెక్స్ రాకెట్ గుట్టురట్టు

- ఆరుగురు నిర్వాహకులు, ఏడుగురు సెక్స్ వర్కర్ల అరెస్ట్...
- ముగ్గురు విటులు, ఇద్దరు లాడ్జి నిర్వాహకులు కూడా..
- 15 సెల్‌ఫోన్లు, రెండు బైకులు, రూ.5 వేల నగదు స్వాధీనం



సెక్స్ వర్కర్లు, వ్యభిచార గృహ నిర్వాహకులను అరెస్టు చూపుతున్న పోలీసులు

కర్నూలు : కర్నూలులో కొన్నేళ్లుగా సాగుతున్న సెక్స్ రాకెట్ గుట్టును షీ–టీమ్స్ బృందం రట్టు చేసింది. మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐలు పీరయ్యయాదవ్, చంద్ర, షీ–టీమ్స్ ఇన్‌చార్జ్ ఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి కర్నూలు నగరంలోని మూడుచోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఆరుగురు నిర్వాహకులు, ఏడుగురు సెక్స్ వర్కర్లు, ముగ్గురు విటులు, ఇద్దరు లాడ్జి నిర్వాహకులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 15 సెల్‌ఫోన్లు, రెండు బైకులు, రూ.5 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ వెంకటాద్రి వివరాలను వెల్లడించారు. గుంటూరు, విశాఖపట్నం, ఒంగోలు, పశ్చిమగోదావరి ప్రాంతాల నుంచి మహిళలను దిగుమతి చేసుకుని ఒక్కొక్కరికి రోజుకు రూ.5 వేలు చొప్పున చెల్లించి వారి ద్వారా రోజుకు రూ.20 వేల చొప్పున నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో విటుడి ద్వారా రూ.3,500 చొప్పున నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. వాట్సాప్ ద్వారా అమ్మాయిల ఫొటోలను విటులకు పంపించి బేరం కుదుర్చుకునేవారు. పాత ఈద్గా నుంచి కల్లూరుకు వెళ్లే రహదారిలో ఉన్న మారుతి లాడ్జిపై దాడులు నిర్వహించి నిర్వాహకులు అక్బర్ బాషా, రమేష్‌తో పాటు ఒంగోలు పట్టణానికి చెందిన ఆశను అదుపులోకి తీసుకున్నారు. అలాగే విటుడు జగదీష్‌గౌడ్‌ను అరెస్టు చేశారు. అలాగే నగర శివారులోని బెంగళూరు రోడ్డులోని బాలాజీ విల్లాస్ వెంచర్‌లో ప్లాట్ నం.117పై దాడులు నిర్వహించి ఆర్గనైజర్లు మహేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మిలను అదుపులోకి తీసుకున్నారు. స్వాతి అనే మహిళ పరారైంది. బాధితులు శారద, సికిందర్, సుజాతలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఐటీసీ ఫ్యాక్టరీ వెనుక భాగంలోని రాఘవేంద్ర నగర్‌లో ఓ ఇంటిపై దాడులు నిర్వహించి విటులు హర్షవర్ధన్‌రెడ్డి, రాఘవేంద్ర కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. అనంతపురం పట్టణానికి చెందిన కృష్ణవేణి, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మాధవి, నాగమణిలకు విముక్తి కల్పించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

– ఇద్దరికి తీవ్రగాయాలు



మృతి చెందిన బాలరాజు

కర్నూలు/కర్నూలు హాస్పిటల్ : కర్నూలు శివారులోని బెంగళూరు జాతీయ రహదారిపై జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. కర్నూలుకు చెందిన వి.బాలరాజు(60), వడ్లగండ్ల శివారెడ్డి టైలర్ పని చేస్తూ జీవించేవారు. బాలరాజుకు నగర శివారులోని రింగ్ రోడ్ దగ్గర గోరంట్ల అసోసియేట్స్ వెంచర్ దగ్గర పొలం ఉంది. గురువారం ఇద్దరు ఏపీ 21 ఎఎ2798 బైక్‌పై వెంచర్ దగ్గరకు బయలుదేరారు. ఓర్వకల్లులో ప్రైవేటు వైద్యుడిగా పనిచేసే చరణ్‌సాయి ఏపీ21 బీకే 7249 అవెంజర్ వాహనంపై వేగంగా వెళ్తూ వెనుక నుంచి బాలరాజు బైక్‌ను ఢీకొట్టాడు. ఘటనలో బాలరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. శివారెడ్డి, చరణ్‌సాయికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శివారెడ్డి ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

రోడ్డు దాటుతూ..

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన రామాంజనేయులు(35) తండ్రి మారెప్ప కడుపునొప్పి ఉండడంతో ఇటీవల కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో ఆపరేషన్ చేయించారు. బుధవారం రాత్రి స్వగ్రామానికి వెళ్లేందుకు రామాంజనేయులు ఆటోలో నగర శివారులోకి వెళ్లి మానస డాబా వద్ద లారీ ఎక్కివెళ్లేందుకు రోడ్డు దాటే ప్రయత్నం చేశాడు. ఈక్రమంలో డోన్ వైపు నుంచి ఏపీ21 ఎడబ్ల్యూ 7457 కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో రామాంజనేయులు తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతేడి భార్య ఓబులమ్మ ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

బోయకృష్ణ హత్య కేసు
నిందితుల కాల్‌డేటా సేకరణ



బోయకృష్ణ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు (ఫైల్)

కర్నూలు సీక్యాంప్: మాజీ మావోయిస్ట్ నేత బోయకృష్ణ హత్యకేసులో నిందితులుగా ఉన్న వారి కాల్‌డేటాను పోలీసులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారిని ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు వారికి ఇంకెవరైనా సహకరించారా అన్న కోణంలో విచారిస్తున్నట్లు సమాచారం. మాజీ మావోయిస్ట్ నేత బోయకృష్ణను గత నెల 4 పసుపలలో దారుణహ్యాతకు గురైన విషయం తెలిసిందే. కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు, బోయ చిన్న ఎల్లయ్య, కుర్వ మహేంద్ర హత్యలో పాల్గొన్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఈ హత్యలో అధికార పార్టీ నేతలు ఉన్నట్లు బోయకృష్ణ బంధువులు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుల కాల్‌లిస్ట్ దర్యాప్తు సక్రమంగా సాగితే హత్యకు పరోక్షంగా సహకరించిన వారి వివరాలు బయటకు వచ్చే ఆస్కారం ఉంది.

కోర్టుకు హాజరైన డెకాయిట్ కేసు నిందితులు



కోర్టుకు వస్తున్న నిందితులు

డోన్ టౌన్: గతేడాది అక్టోబర్ 13న ఓబులాపురం మెట్టవద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన దారి దోపిడీ (రూ.5.50 కోట్లు) కేసు నిందితులు గురువారం డోన్ కోర్టుకు హాజరయ్యారు. రాజస్థాన్‌లో ప్రధాన నిందితుడు భీమ్‌సింగ్ జిల్లా పోలీ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా మిగిలిన నిందితులను జిల్లా పోలీస్ ప్రత్యేక బృందం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కర్నూల్ సబ్‌జైల్‌లో ఉన్న నిందితుడు పునరత్ గోస్వామి, తగరం చౌదరి, భరత్ కుమార్ మాలీ, పునరత్ గోస్వామిలను వాయిదా నిమిత్తం గురువారం స్థానిక కోర్టుకు తీసుకొచ్చారు.



ప్రజా సంకల్ప యాత్ర

నవ వసంతం

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అద్దైర్య



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు ని



పెద్దూరులో జననేతతో కలిసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



...ం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

7న జిల్లాకు సీఎం రాక

- సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న చంద్రబాబు

కర్నూలు(అగ్రికల్చర్): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 7వ తేదీన జిల్లాకు రానున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 12 గంటలకు సిద్ధాపురం చేరుకొని అక్కడ ఎత్తిపోతల పథకాన్ని స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తారు. అక్కడే జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సిద్ధాపురంలో జన్మభూమి గ్రామ సభలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను పరిశీలిస్తారు. మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి మల్టీ సెక్టోరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తారు. అదేవిధంగా అక్కడే అర్బన్ హౌసింగ్ స్కీంకు, రైతు బజార్ ఏర్పాటుకు శంకుస్థాపనచేస్తారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని..అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా అమరావతికి వెళ్తారు.

ఏర్పాట్లను పరిశీలించిన జేసీ


అధికారులకు సూచనలిస్తున్న జేసీ ప్రసన్న వెంకటేష్

ఆత్మకూరురూరల్: ఈనెల 7న సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు రానుండటంతో అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువు కట్ట సమీపంలో ఏర్పాటు కానున్న సభా స్థలిని గురువారం జేసీ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఆయన మొదట స్టేజ్ –2 పంప్ హౌస్ వద్దకు వెళ్లి అక్కడి పనులు పరిశీలించారు. తరువాత ముఖ్యమంత్రి ప్రసంగించే వేదికను, స్టాళ్లను ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యంగా వారు వచ్చిన బస్సులను సభావేదికకు సమీపంలోనే పార్క్ చేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి వివరించారు. జేసి వెంట ఆర్‌డీఓ హుస్సేన్‌సాహెబ్, డీఎస్పీ మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

'రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదం'


మాట్లాడుతున్న కపిలేశ్వరయ్య

కోవెలకుంట్ల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుండటం హాస్యాస్పదమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య అన్నారు. గురువారం స్థానిక ధ్యానమందిరంలో పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బూత్‌స్థాయి కార్యకర్తలు పార్టీకి పట్టుగొమ్మలని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లింగన్న, రాష్ట్ర నాయకులు శివన్న, నరసింగారావు, వెంకటకుళాయి, పట్టణ అధ్యక్షుడు ఎంవీ సుబ్బయ్య, నాయకులు వెంకటకృష్ణమూర్తి, ఏవీ సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, రంగనాయకులు పాల్గొన్నారు.

- పొంచివున్న సీజనల్ వ్యాధులు
- రైతుల అప్రమత్తతే శ్రీరామరక్ష
- కంబాలపాడు పశువైద్యాధికారి మల్లికార్జునరెడ్డి సూచనలు

చలికాలం.. పశువులు భద్రం!

మేత మేస్తున్న పశువులు


పాడి-పంట

కృష్ణగిరి: 'చలి మనుషులనే కాదు పశువులను సైతం వణికిస్తోంది. ఈ కాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువ. గొంతువాపు, జబ్బ వాపు, నిమోనియా, బొబ్బ, పీపీఆర్ వ్యాధులు సోకే ప్రమాదముంది. పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండటమే వాటికి శ్రీరామరక్ష. గొంతువాపు, నిమోనియా వ్యాధి సోకిన 24గంటల్లో వైద్యం అందించకపోతే పశువులు మృత్యువాత పడతాయి' అంటున్నారు కంబాలపాడు పశువైద్యాధికారి మల్లికార్జునరెడ్డి(8790997455). సకాలంలో పశువైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచిస్తున్నారు. ఆయన తెలిపిన మరిన్ని సూచనలు, సలహాలు..

గొంతువాపు లక్షణాలు

చలికాలంలో గొంతువాపు వ్యాధి ఎక్కువగా గేదెలు, దున్నపోతులకు సోకుతుంది. వాధి సోకినప్పుడు గొంతు వద్ద ఉబ్బడంతో ఊపిరి సరిగా తీసుకునే అవకాశం ఉండదు. దీంతో బలవంతగా ఊపిరి తీసుకుని అవస్థ పడతాయి. ఈ సమయంలో వాటి కడుపు ఉబ్బడం, నేమరు తక్కువగా వేయడం, శరీరంలో ఉష్ణోగ్రత బాగా పెరిగి నోటి నుంచి నురగ ధారగా వస్తుండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సమయంలో వెంటనే పశువైద్యుని వద్దకు తీసుకెళ్లాలి. చికిత్సలో భాగంగా వ్యాక్సిన్ రెండు రోజులు పాటు చేయిస్తే గొతువాపు వ్యాధి తగ్గి పశువులు సాధారణ స్థితికి చేరుకుంటాయి.

జబ్బ వాపు వ్యాధి

జబ్బవాపు వ్యాధి ఎక్కువగా యవ్వనంలో బలిష్టంగా ఉన్న ఆవులకు, కోడెలకు సోకుతుంది. వ్యాధి సోకినప్పుడు పశువులు కుంటుపడతాయి. ఈ సమయంలో కాలు తీసి కాలు వేయలేని స్థితిలో ఉంటాయి. జ్వరంతో బాధపడుతూ మేత సరిగ్గా మేయలేవు. ఇలాంటి లక్షణాలు ఉన్న పశువుల జబ్బుల వద్ద చేయితో మసాజ్ చేస్తే(రుద్దితే) ఒక రకమైన శబ్దం వస్తుంది. వ్యాధి సోకిన పశువులకు వైద్యం అందించకపోతే ప్రాణాపాయం.

నిమోనియా

పలు గ్రామాల్లో పశువులు, గొర్రెలు ఎక్కువగా ఇంటి ముందే కట్టేస్తుంటారు. చలికాలంలో ఈ వ్యాధి దూడలు, గొర్రెలకు ఎక్కువగా వస్తుంది. ఇవి చలిని తట్టుకోలేక దగ్గడం, తుమ్మడం వల్ల ముక్కుల్లో చీమిడి కారడం జరుగుతుంది. దీంతో ఊపిరితిత్తులు ఉబ్బడంతో దూడల్లో మరణాలు ఎక్కువగా ఉంటాయి. గమినించిన వెంటనే రైతులు పశువైద్యున్ని సంప్రదిస్తే మూడు రోజుల పాటు వ్యాక్సిన్‌లు అందిస్తే సాధారణ స్థితికి చేరుకుంటాయి.

బొబ్బ రోగం, పీపీఆర్

ఈ వ్యాధులు ఎక్కువగా గొర్రెలు, మేకల్లో వస్తుంది. ఈ వ్యాధులు వైరస్ వల్ల సోకుతుంది. బొబ్బ లక్షణాలున్న వాటిని గుర్తించి మందలకు దూరంగా ఉంచాలి. లేకపోతే అన్నింటికీ సోకుతాయి. దీని వల్ల పాల దిగుబడి తగ్గి పిల్లలు చనిపోయే ప్రమాదం ఉంది. వ్యాధిని గుర్తించి వ్యాక్సిన్ వేయించాలి. లేకపోతే మృత్యువాత పడతాయి.

అందుబాటులో వ్యాక్సిన్‌లు

చలికాలంలో పశువులకు సోకే గొంతువాపు వ్యాధితో పాటు జబ్బవాపు, నిమోనియా, బొబ్బరోగం, పీపీఆర్ వ్యాధుల నివారణకు వ్యాక్సిన్‌లు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయి. ఏటా మే నెలలో నిర్వహించే క్యాంపుల్లో పశువులకు తప్పక టీకాలు వేయించాలి. ప్రభుత్వం అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

సమస్యలపై స్పందించే వారినే ఎన్నుకోండి

- ఏపీటీసీఏ జిల్లా అధ్యక్షుడు రఘునందన


మాట్లాడుతున్న రఘునందన

పత్తికొండ: ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే వారినే నాయకులుగా ఎన్నుకోవాలని ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీస్ అసోసియేషన్ (ఏపీటీసీఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘునందన, కర్ణాకర్ సూచించారు. గురువారం స్థానిక ట్రెజరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 7న కర్నూలు డీటీఓ కార్యాలయంలో జరగనున్న సంఘం ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల స్థానాలకు తాము బరిలో ఉన్నామన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే ఉద్యోగుల సమస్యలపై ఎన్నోసార్లు పోరాటాలు చేశామన్నారు. తమ సేవలను గుర్తించి అవకాశం ఇవ్వాలని కోరారు. సమస్యల పట్ల అవగాహన లేని వ్యక్తులకు ఓటు వేయవద్దన్నారు. సమావేశంలో ఏపీఎన్‌జీఓ రాష్ట్ర నాయకుడు టీఎండీ ఉశేన్, తాలుకా అధ్యక్షుడు ఆస్పరి సాయిబాబా, స్థానిక నాయకుడు వీరేశసప్ప పాల్గొన్నారు.

పశువైద్యశాలలకు సొంత భవనాలు

- రూ.6.26 కోట్ల నాబార్డు నిధుల మంజూరు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలోని 17 పశువైద్యశాలలకు స్వంత భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.6.26 కోట్ల నాబార్డు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల, ఆళ్లగడ్డల్లో వెటర్నరీ హాస్పిటళ్ల నిర్మాణానికి రూ.89.50 లక్షల ప్రకారం రూ.1.79 కోట్లు మంజూరు చేశారు. ఇందులో రూ.6లక్షలతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. హొలగుంద మండలం హెబ్బటం, పాములపాడు మండలం మిట్టకందాల, మంత్రాలయం, ఆత్మకూరు మండలం వెంకటాపురం, సి.బెలగల్ మండలం పోలకల్ గ్రామాల్లోని వెటర్నరీ డిస్పెన్సరీలకు రూ.34.50 లక్షల ప్రకారం మొత్తం రూ.1.72 కోట్లు మంజూరు చేశారు. ఇందులో ఒక్కో వెటర్నరీ డిస్పెన్సరీకి రూ.2లక్షలతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. నంద్యాల మండలం ఉడుములాపురం, కానాల, మంత్రాలయం మండలం సూగూరు, పాణ్యం మండలం తమ్మరాజుపల్లి, అవుకు మండలం సంగపట్నం, సింగవరం, ప్యాపిలి మండలం గార్లదిన్నె, కృష్ణగిరి మండలం అమకతాడు, గోస్పాడు మండలం జిల్లెల్ల, చాగలమర్రి మండలం చిన్నబోధనం గ్రామాల్లోని పశువైద్యశాలలకు సొంతభవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.27.50 లక్షల ప్రకారం రూ.2.75కోట్లు మంజూరు చేశారు. ఒక్కో గ్రామీణ పశువైద్యశాలకు రూ.లక్షతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.

సామాన్యులకు చింత

- కిలో చింతపండు రూ.250
- ఆందోళనలో వినియోగదారులు
- చత్తీస్‌ఘడ్, మైసూర్ నుంచి తగ్గిన దిగుబడులు

కృష్ణగిరి: పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అన్నదాత ఒక పక్క ఆందోళన చెందుతుండగా.. మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయి. ఇక మూడు నెలలుగా చింతపండు ధర చుక్కలు చూపిస్తుండటంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు.

చింతపండు రకాలు

చింతపండులో కట్టె, పిక్క, ఫ్లవర్ తదితర రకాలు ఉన్నాయి. క్వాలిటీని బట్టి వ్యాపారులు వీటి ధరను నిర్ణయిస్తారు. అక్టోబర్ నెలలో కిలో చింతపండు రూ.130నుంచి రూ.155తో అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం మొదటి రకం రూ.200నుంచి రూ.250ఉండగా, రెండో రకం రూ.180నుంచి రూ.200పలుకుతోంది. రెండు నెలల్లోనే కిలోపై రూ.80నుంచి రూ.100వరకు పెరగడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది.

అధిక వర్షాలు కురిసినా.. కాపు అంతంతే..

ఈయేడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భారీ వర్షాలు పడినా చింత పంట ఆశాజనకంగా లేదు. మండలంలో చుంచు ఎర్రగుడి, అమకతాడు, బోయబొంతిరాళ్ల తదితర గ్రామాల్లో చింతచెట్లు అధికంగా ఉన్నాయి. గతంలో పెద్దలు కరువుకు చింతలు.. కాలానికి మామిళ్ల పంటలు వస్తాయన్న మాట తిరగబడుతోంది. చింతలు కాపు లేక పోగా ఇప్పటి వరకు మామిడి పూత లేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

తగ్గిన దిగుబడులు

తెలుగు రాష్ట్రాలకు చత్తీస్‌ఘడ్, మైసూర్ ప్రాంతాల నుంచి చింత పండు దిగుమతి వచ్చేది. ఇప్పుడు ప్రతి చోట చింతపండు వాడకం అధికం కావడం కూడా ధరలు పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. మూడు నెలలుగా చింతపండు సరఫరా 40శాతానికి పడిపోవడంతో ధరలు పెరిగిపోయాయని అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్లలో ఈ ధరలు ఎన్నడూ చూడలేదని అమకతాడు గ్రామానికి చెందిన హనుమంతు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చింతపండు ధరలు అదుపులోకి తీసుకురావాలని చుంచు ఎర్రగుడి గ్రామానికి చెందిన గోకారమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.


చుంచు ఎర్రగుడి సమీపంలో పలచగా కాసిన చింత చెట్లు

సాక్షి క్లాసిఫైడ్స్



DRIVING SCHOOL

■మహిళలకు శుభవార్త! ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్, కర్నూలు నగరంలో 2 వీలర్ శిక్షణ లేడీ ట్రైనర్ ద్వారా 9 సం॥లు అనుభవం గల మహిళ ద్వారా శిక్షణ ఇవ్వబడును. ఆషా-79972 71644, 79970 88037. [L-700562]



PG DISTANCE & EVENING COLLEGE

■ M.SC-MATHS, STATISTICS, PSYCHOLOGY, COMPUTER, IT, BOTANY, ZOOLOGY, BIOTECH, CHEMISTRY, BLISC, LLM, MBA, M.COM, MA, MCA, PG DIPLOMA, శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కో-ఎడ్యుకేషన్, 83094 04825, KNL. [L-603994]

COMPUTER EDUCATION

■ IT WISDOM (NEW YEAR OFFER UPTO 30% DIS.) M.S.Office, Photoshop, P.C H.W & N.W, C, C++, JAVA, .Net, Oracle, AUTOCAD, Tally, DTP, DCA, ADCA, PGDCA etc, KNL - 97041 12524. [L-700534]

■ కేవలం Exam ఫీజుతో ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం. M.S.Office, DTP, Tally, Hardware, 'C'. ఈ రోజే సంప్ర: NICE COMPUTER EDUCATION, శ్రీరామ థియేటర్ ప్రక్కన, కర్నూలు. సెల్: 93968 61308. [L-700554]

ADMISSIONS

■10th పాస్ అయిన వారికి D.E.H.M. డిప్లొమా ఇంటర్ (ఎనీ గ్రూప్) పాస్ అయిన వారికి B.E.M.S. బ్యాచిలర్ E.H. మెడికల్ కోర్సులు కలవు. సంప్ర : 7661074143, 9398359238. [A-3910]



■కొత్త బస్టాండుకు దగ్గరలో వాయిదా పద్ధతిలో షాపులు అమ్మకానికి కలవు & కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3 కి.మీ దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. 33x40, బ్యాంక్ లోన్ కలదు. క్రిష్ణమూర్తి-95330 49765. [L-700548]

PLOT FOR SALE

■ప్లాట్లు... ప్లాట్లు... ప్లాట్లు.. కొనబడును. అమ్మబడును. కొనిచ్చి అమ్మబడును. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు EMI కలదు. DTCP అప్రూవల్ ప్లాట్లకు మాత్రమే బ్యాంక్ లోన్ కలదు. సెల్: 81796 09214. [L-700552]

FLAT FOR SALE

■కర్నూలు సెయింట్ జోసెఫ్ కాలేజ ఎదురుగా సంకేసుల రోడ్డు, NVR హోటల్ వెనుక, దత్తసాయి అపార్ట్‌మెంట్, తూర్పు ఫేస్, 4వ ఫ్లోర్, 2 బెడ్‌రూం ఫ్లాట్ (1500 sft) పుల్లి ఫర్నిష్‌తో అమ్మబడును. 94410 92702, 99856 72272 [L-700559]

HOUSE FOR SALE

■నందికొట్కూరు రోడ్ నందు గోపి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి శ్రీ కైలాసగిరి హోమ్స్ నందు డుప్లెక్స్ & ఇండిపెండెంట్ హౌసెస్ తక్కువ ధర, ఎక్కువ నాణ్యతతో అందిస్తున్నాము. 88863 23421 [L-603990]

LEASE / RENT

■కర్నూలు - కల్లూరు, NH-7 హంద్రీనీవా బ్రిడ్జి దగ్గర, వాటర్ ట్యాంక్ ఎదురుగా సుమారు 22 సెంట్ల (70x150) 6 అడుగులు కల్లిఓపెన్ ప్లాట అద్దెకు కలదు. 99592 50613 [L-700564]

TO-LET

■ 3 bedroom spacious house & 1 bedroom house for Rent near Amma hospital, Call 7337069700. [HA-5295]



కొవ్వొత్తుల తయారీ

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకులు మేమే ఇస్తాం...కొంటాం... నో ఛార్జెస్. శాంతి క్యాండిల్స్. సంప్ర: 7550180671, 7550180681. [K-595130]

BUSINESS SERVICES



GOLD FINANCE

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్టుకూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

BUSINESS OFFER

■మోను క్యాండిల్స్, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారుచేసి, రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం. అమ్మమైనం, సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. 90595 81265 [L-700561]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో ఛార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688774]

■శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కర్పూరంబ్రాన్ని తయారీ నేర్పించబడును. అప్పులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

SEPTIC TANK



■సెప్టిక్‌ట్యాంక్ నిండిందా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును & మినీ లారీలు బాడుగకు ఇవ్వబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ & మినీ లారీ ట్రాన్స్‌పోర్ట్, బంగారుపేట, R.S.రోడ్, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-603993]


AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

MARRIAGE SERVICES



■ఉచిత వివాహ సంబంధాలు. అన్ని కులాల సాఫ్ట్‌వేర్, గవర్నమెంట్ ఎంప్లాయిస్ వారికి మొదటి / 2వ వివాహాలు వయస్సుతో సంబంధం లేకుండా చూడబడును. R&B ఎదురుగా, సి.క్యాంపు, కర్నూలు. సెల్: 85007 40100, 81850 66448 [L-700518]



■నిరుద్యోగ యువతీ/ యువకులకు ఉపాధి అవకాశం. మా కంపెనీలో పార్ట్/ ఫుల్ టైంగా వర్క్‌చేస్తూ నెలకు 20 వేలు సంపాదించే అవకాశం. సంప్ర: నంద్యాల. 84668 49005 [L-700563]

■సోలార్ కంపెనీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: నవత ట్రాన్స్‌పోర్ట్ opp: విద్యుత్ భవన్, కొత్త బస్టాండ్ కర్నూలు. 70327 82366, 81061 84820 [L-700551]

■మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్-డిగ్రీ. సంప్ర: Concept Software Vision క్రిష్ణకాంత్ ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. సెల్ : 97031 28212 [L-700560]

■గోపి ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, మేనేజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పనిమనిషి కావలెను. బిషప్ చర్చ్ ఎదురుగా, నంద్యాల రోడ్, కర్నూలు. 91337 15733 [L-603989]

■SSC/INTER/Degree (P/F) అయి ఖాళీగా వున్న 39 మంది స్త్రీ/పు॥లు కావలెను. జీ॥ 10 వేలు+కమీషన్4200+ బోనస్+ ఫ్రీ రూం. 29 సం॥లోపు వారు సంప్ర. శ్రీనివాస టాకీస్ ఎదురుగా, కల్లూరు రోడ్డు, కర్నూలు. 95502 50229 [L-700555]

■ప్రముఖ జ్యూవెలరీ షోరూం నందు సేల్స్‌మెన్, సిస్టమ్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఇంటర్ ఆపైన విద్యార్హత కల్గిన యువతీ యువకులు. కర్నూలు నగరానికి చెందినవారు కావలెను. సెల్: 99082 22344 [L-325]

■(1) ఆఫీస్ అసిస్టెంట్: ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి పూర్తిస్థాయి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండవలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. (2) అకౌంట్ అసిస్టెంట్ B.Com with Tally విద్యార్హత కలిగి అకౌంట్స్ నందు 2 సం॥ల అనుభవం ఉండవలెను. ఇంటర్వ్యూ 6.1.18. మేరు ఆటోమొబైల్స్, బాలాజీనగర్, కర్నూలు. 98663 10064 [L-603997]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ కంప్యూటర్ టైపింగ్ వర్క్ MS Words లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp @gmail.com ఫోన్:7416729856. [H-684456]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ ఉద్యోగాలు: కర్నూల్, ఆధోనిలో YMMC కంపెనీలో 10th,ఇంటర్,డిగ్రీ, 28 సం.లోపు యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు. నో ఫీ, రూం ఫ్రీ. ✆ 9177342337. [T-0890794]

■మీ జిల్లాలోని LTD కంపెనీలకు సూపర్ వైజర్స్ హెల్పర్స్ ఇన్‌ఛార్జ్, టీం లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+ భోజనం ఫ్రీ. 96406 56625, 96407 05668 [G-685]

■ SSగ్రూపు కం॥లో Allసూపర్‌వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, హెల్పర్స్, ఆర్గెంటుగా కావలెను. జీ: 13,000-16,000,రూం+మీసొకర్యం.Qly: 5th - డిగ్రీ, S.S. గ్రూప్ 2-4-1033, సమత పురి కాలనీ, Hyd. 9553632447, 9553633437. [H-695588]

■బనగానపల్లె జీవన్ హోమియోస్టోర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఫ్యాకల్టీ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర : 9010085974. [A-304]

■ ఉద్యోగాలు Govt. Reg సంస్థలో మీ మండలాల వారిగా D.O. ఉద్యోగాలు చేయుటకు 10 to డిగ్రీ స్త్రీ/పు॥ కావలెను. జీతం 9000/- వెంటనే ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్ హన్మకొండ. WGL సెల్: 7893866238 [WA-561]

■ప్రముఖ కంపెనీలో చేరిఇంటివద్దనే ఉంటూ వ్యాపార ప్రకటనలు SMSలు చేయుటకు అభ్యర్థులుకావలెను.ఆకర్షణీయమైనజీతం Cont: Srinu(MCL)✆9642795077 [G-676422]

■ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ఇన్‌ఛార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH : 91005 93970,79976 63565. [V- 6164]

■ఇంటి వద్దనే ఉండి ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ పాతరికార్డ్స్ చూచి క్రొత్త రికార్డ్స్ రాయుటకు స్త్రీ/పు కావలెను. వారానికి జీతం : 5 వేలు అందరూ అర్హులే సంప్ర : 8463978841 [P- 897272]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెనీ సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌ఛార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■జాబ్ గ్యారెంటీ మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లాస్థాయి టెక్నికల్ ఫెస్ట్



కర్నూలు సిటీ: వెంకాయపల్లె దగ్గర ఉన్న జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించారు. కాలేజీ స్థాయిలో నిర్వహించిన ఫెస్ట్‌లో ఉత్తమ నమూనాలను జిల్లాస్థాయి ఫెస్ట్‌లో ప్రదర్శించారు. 12 ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన 498 మంది విద్యార్థులు 150 నమూనాలు ప్రదర్శించారు. ఫెస్ట్‌ను జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ జి.వంశీధర్ ప్రారంభించారు. అనంతపురం జేఎన్‌టీయూ వారు జిల్లా స్థాయిలో టెక్నికల్ ఫెస్ట్ నిర్వహణ బాధ్యతలు తమకు అప్పగించడంపై సంతోషదాయకమన్నారు. అనంతరం కాలేజ్ ప్రిన్స్‌పాల్ డా.సి శ్రీనివాసరావు వివిధ కాలేజీల విద్యార్థులు రూపొందించిన నమూనాలను వీక్షించారు. ముగింపు కార్యక్రమానికి జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ ఆచార్య పి.చెన్నారెడ్డి హాజరై ఎంపికైన నమూనాలకు సంబంధించి విద్యార్థులకు బహుమతులు అందించారు. జి.పుల్లయ్య కాలేజీ డీన్ డా.ప్రేమ్‌కుమార్, ఇతర కాలేజీల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నమూనా గురించి వివరిస్తున్న విద్యార్థిని

11 నుంచి రామిరెడ్డి తాత రజతోత్సవాలు

– తాత సేవా సంస్థానంలో వాల్ పోస్టర్ల విడుదల



కల్లూరు: అవధూత రామిరెడ్డి తాత రజతోత్సవాలను 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తాత సేవా సంస్థాన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పాతకల్లూరులోని రామిరెడ్డి తాత సంస్థాన్‌లో ఉత్సవాల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రామిరెడ్డి తాత మహాసమాధి చెంది 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది ఐదు రోజుల పాటు ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 15న తాత కాంస్య విగ్రహంతో శోభాయాత్ర నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం హారతి అనంతరం అన్నదానం చేపడుతున్నామని చెప్పారు.

7న వాగ్గేయకార వైభవం సంగీత కచేరి

కర్నూలు(ఆర్‌యూ) : సి.క్యాంపు సెంటర్ టీజీవీ లలిత కళాసమితిలో ఈ నెల 7వ తేదీ ఆదివారం వాగ్గేయకార వైభవం సంగీత కచేరి ఏర్పాటు చేస్తున్నట్లు కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు రసమయి పురస్కార గ్రహీత కుమారి వై.వి.కీర్తిశ్రీ చే సంగీత కచేరి ఉంటుందని తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కర్నూలు : గత నెల 31న కత్తిపోట్లకు గురైన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నాల్గవ పట్టణ పోలీసులు తెలిపారు. శరీన్‌నగర్‌లో నివాసముంటున్న చిట్టిబాబు, కళావతి దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు కిశోర్(22) సర్వశిక్ష అభియాన్‌లో కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. గతనెల 31 అర్ధరాత్రి నిర్మల్ నగర్‌లో బైక్‌పై వెళ్తుండగా టీవీఎస్ షోరూమ్ వెనుక రైస్‌మిల్లు సమీపంలో కొంత మంది యువకులు ఎదురుపడి శుభాకాంక్షలు చెప్పుకునే విషయంలో ఘర్షణకు దిగారు. మాటామాటా పెరిగి ఇద్దరు గుర్తు తెలియని యువకులు కిశోర్‌ను కత్తితో పొడిచారు. గమనించిన స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో గురువారం మృతి చెందాడు. నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(న్యూసిటీ): బంగారుపేట ఎంఆర్‌బీ ట్రేడ్ సెంటర్‌లోని యాదవ సంఘం కార్యాలయంలో గురువారం సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు జి. సోమన్న, రెడ్‌క్రాస్ ఛైర్మన్ శ్రీనివాసులు, డాక్టర్ నాగేశ్వరయ్య, సీతారాం, సదానందస్వామి, అయ్యన్న, మదిలేట్టి, బీసీ సంఘం నాయకుడు టి. శేషఫణి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కట్టమంచి విద్యార్థుల ప్రతిభ

కర్నూలు సిటీ: ఇటీవలే హైదరాబాదు పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన సీబీఎస్ఈ ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో కట్టమంచి రామలింగారెడ్డి సెకండరీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని విద్యా సంస్థల అధినేత వి.జనార్ధన్‌రెడ్డి, డైరెక్టర్ వి.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం స్కూల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిప్రణీత, హాజీరాము స్కాన్(8వ తరగతి) 'ఆల్కాహాల్ డిటెక్షన్, ఆటోమెటిక్ వెహికిల్ ట్రాకింగ్''అనే అంశంపై నమూనా ఏర్పాటు చేశారన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

కంబంపాటి స్పందన హర్షణీయం


సమావేశంలో మాట్లాడుతున్న సుభాష్

కర్నూలు(అర్బన్): వాల్మీకి/బోయలను ఎస్టీలుగా గుర్తిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ కంబంపాటి హరిబాబు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి జువల్‌ఓరమ్‌కు లేఖ రాయడం హర్షణీయమని వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం సుభాష్ చంద్రబోస్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. వీఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను ఈ నెల 7న కర్నూలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ స్థాయిలో ఉద్యమ నిర్మాణంపై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. నాయకులు గూడూరు గిడ్డయ్య, కె. నాగేశ్వరి, నాగమణి, శివన్న, లోకేష్, బోయ గోపి, శివ, మల్లకల్లు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే లక్ష్యం.. పర్యవేక్షణ శూన్యం

- మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి పోస్టు ఖాళీ
- సీటుకే పరిమితమైన పర్యావరణ ఇంజినీర్
- స్వచ్ఛ సర్వేక్షణ్ ఆవార్డు దక్కేనా?
- కర్నూలు నగరపాలక సంస్థలో దుస్థితి



కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయం


మాసుంబాషా దర్గా వద్ద టిప్పర్‌లో చెత్తను తరలిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

కర్నూలు (టౌన్) :

పల్లె అయినా పట్టమైనా పరిశుభ్రంగా కనిపించాలంటే సంబంధిత పంచాయతీ/ మున్సిపాల్టీలోని పారిశుద్ధ్య విభాగానిదే కీలక పాత్ర. ఈ విభాగం ఎంత బాగా పనిచేస్తే అంత మెరుగైన ఫలితాలుంటాయి. అయితే ఇందుకు ప్రధానంగా పర్యవేక్షణ తప్పనిసరి. అదే లేకుంటే ఎంత ప్రచారం, ఎన్ని వాహనాలు, ఎంత అవగాహన ఉన్నా ఫలితముండదు. ప్రస్తుతం కర్నూలు నగర పాలక సంస్థ తీరు ఇందుకు నిదర్శనం. సిబ్బంది ఉన్నా.. పర్యవేక్షణకు అధికార యంత్రాంగం లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఈ కారణంగానే పారిశుద్ధ్య పరిరక్షణ విషయంలో ఆశించిన లక్ష్యాలు నెరవేరడం లేదన్న విమర్శలున్నాయి.

కీలక అధికారి పోస్టు ఖాళీ..

5.50 లక్షల జనాభా కలిగిన నగరంలో 51 వార్డులున్నాయి. పారిశుద్ధ్య పరంగా 13 శానిటేషన్ డివిజన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 800 మంది రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు విధుల్లో నిమగ్నమవుతున్నారు. వీరంతా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆయా డివిజన్లలో చెత్త చెదారం తొలగించడం, ఇంటింటి చెత్తను సేకరించడం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం తదితర పనులు చేయాల్సి ఉంది. వీరిపై పర్యవేక్షణకు మేస్త్రి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ సూపర్‌వైజర్, వీరిపై ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ తప్పనిసరి. అయితే పారిశుద్ధ్యం విషయంలో ఇంతటి కీలకమైన పోస్టు 5 నెలలుగా ఖాళీగా ఉండడంతో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలున్నాయి.

అవార్డు వరించేనా?

కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీల ఎంపికతో పాటు పెద్ద ఎత్తున పట్టణాలకు నిధులు మంజూరు చేస్తోంది. ప్రత్యేకించి సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తోంది. చెత్తను ఎక్కడబడితే అక్కడ కాకుండా డస్ట్‌బిన్‌లలోనే వేసేలా చూడడం, వంద శాతం ప్లాస్టిక్ నిషేధం, పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తదితర అంశాల్లో మెరుగైన పనితీరు కనబరచిన పట్టణాలకు స్వచ్ఛా సర్వేక్షణ్ అవార్డు ఇవ్వనుంది. అవార్డు కోసం కర్నూలు మున్సిపాల్టీ తన వంతుగా కృషి చేస్తోంది. అందులో భాగంగా ఇటీవలి కాలంలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రచారం కల్పించడం ఎన్జీఓలు, ప్రజలను మమేకం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నా ప్రధాన సమస్యలపై మాత్రం దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి.

ఇంజినీర్ పోస్టుకు ఇన్‌చార్జ్‌లే దిక్కు..

ఐదేళ్ల క్రితమే నగరపాలక సంస్థకు ప్రత్యేకించి పారిశుద్ధ్య విభాగానికి పర్యావరణ ఇంజినీర్ పోస్టు మంజూరు చేసినా ఒకరిద్దరు మినహా ఇప్పటి వరకు ఈ పోస్టుకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరే ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా పర్యావరణ ఇంజనీరు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం చెత్త తరలింపు, డంపింగ్, మస్టర్, పారిశుద్ధ్యం, సిబ్బంది సంఖ్య, వాహనాల అవసరం, పనిముట్లు తదితరవాటికి సంబంధించి ఆయనే పర్యవేక్షించాల్సిఉంది. అయితే టెక్నికల్ బ్రాంచ్ డీఈగా ఉన్న బాలసుబ్రమణ్యంకు అదనంగా పర్యావరణ ఇంజనీర్ బాధ్యతలు అప్పగించారు. ప్రతిరోజూ నగరంలో 270 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపు ప్రక్రియను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. అయితే ఇప్పటి వరకు ఆయనకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించకపోవడం, వాహనం కేటాయించకపోవడం గమనార్హం. దీంతో ఆయన ఇంజనీరింగ్ విభాగం డ్రాయింగ్ బ్రాంచ్‌కు పరిమితమయ్యారు. టెండర్ల నిర్వహణ తప్ప పర్యావరణ ఇంజనీర్ బాధ్యతలు గాలికి వదిలేశారన్న ఆరోపణలున్నాయి.

మహిళలపై దాడులను ప్రతిఘటిద్దాం


సావిత్రీబాయికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): సావిత్రీ జ్యోతిబాయి పూలే స్ఫూర్తితో మహిళల హక్కులు సాధించుకోవడంతోపాటు దాడులను ప్రతిఘటించాలని ఐద్వా ఉపాధ్యక్షురాలు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి అలివేలు పిలుపునిచ్చారు. జ్యోతిబాయి పూలే జయంతి వేడుకల్లో భాగంగా రెండో రోజు గురువారం విశ్వవాణి కోచింగ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బోయి పూలే అన్నారు. ఆమె ఆనాడే చదువు విలువ తెలుసుకొని వందలాదిపేద బాలికలకు విద్య నేర్పించారన్నారు. మూఢనమ్మకాలపై దండయాత్ర చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, గజల్ శ్రీనివాస్ లాంటి వారు ఆడపిల్లలను అంగడి బొమ్మల్లా చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు


ఉత్సవంలో పాల్గొన్న భక్తులు


ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

కర్నూలు(న్యూసిటీ): సాయిబాబా సమాధి మహా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తుంగభద్ర ఒడ్డున వెలసిన దక్షిణ షిరిడీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి కంకుమార్చనలు, ఆకు పూజ నిర్వహించారు. రాత్రి బాబా వెండి విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఊరేగింపు చేశారు. పూజల్లో సాయిబాబా భక్తమండలి అధ్యక్షుడు జి.ఎస్.మహాబలేష్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ చలానాలు రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న యూనియన్ నాయకులు

కర్నూలు(న్యూసిటీ): ఆటోలపై రవాణా శాఖ విధిస్తున్న ఫిట్‌నెస్ చలానాలు రద్దు చేయాలని ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణ, ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఆటోలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోతే రోజుకు రూ.50 ప్రకారం వసూలు చేయడం అన్యాయమన్నారు. ఆటోడ్రైవర్లపై పోలీసు, రవాణా శాఖ అధికారులు దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్–2 రామస్వామికి వినతిపత్రం అందజేశారు.

అంధుల సంక్షేమానికి కృషి


అంధులకు మెటీరియల్ అందిస్తున్న కేఈ ప్రభాకర్

కర్నూలు(హాస్పిటల్): అంధుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ అన్నారు. లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా స్థానిక పసుపుల రోడ్డులోని అమ్మ అంధుల పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అంధులు చదువులో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తుండడం గర్వకారణమన్నారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, పాఠశాల అధినేత శ్రీనివాసరావు, గోశాల మాజీ చైర్మన్ శ్రీకాంత్‌నాయుడు, శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు నాగేశ్వరబాబు పాల్గొన్నారు.

కర్నూలు క్లబ్‌పై పోస్టల్ కవర్ విడుదల

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కర్నూలు క్లబ్ ఏర్పడి 121 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ క్లబ్ చిత్రాన్ని ముద్రిస్తూ తపాలా శాఖ ప్రత్యేక స్టాంపు రూపొందించింది. గురువారం పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కవర్ విడుదల చేశారు. పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ స్వాతి మధురిమ తదితరులు పాల్గొన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2 + x_1}{k+1}, \frac{ky_2 + y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$

⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.



4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.



మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ
   2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
   4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
   3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు
   2) బద్దె పురుగులు 3) వానపాములు
   4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్
   3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
   3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా
   3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి
   3) ఉపజాతి 4) కుటుంబం
8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్
   3) జాన్‌రే 4) హుకర్
9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం
   2) పుష్ప లక్షణం 3) ఆవాసం
   4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం
    3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి
    3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
    3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట
    2) మొలస్కా 3) అనెలిడ
    4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా
    3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
    3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
    3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758
    3) 1859 4) 1885
21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె
    3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
    3) విలియమ్ హార్వే
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
    3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం
    2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
    4) టైఫాయిడ్
27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్
    3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు
    సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ
    3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా
    2) క్షయ బాక్టీరియా
    3) అల్సర్ బాక్టీరియా
    4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్
    2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
    4) మాల్ఫిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి
    3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి
    3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
    3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ
    2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
    4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్చోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్
    3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు
    2) ఎముకలు 3) పాదముద్రలు
    4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్చోవ్
    2) థియొడర్ ష్వాన్
    3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HC*l* లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా
    2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
    4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫోర
    3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి





ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌరమండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

కోట బురుజులో ఏముంది?

● వారం రోజులుగా అక్కడే తవ్వకాలు ● నిధి బయటపడవచ్చని ప్రచారం



చెన్నంపల్లి కోట బురుజులో రాళ్లు పగులగొడుతున్న కూలీలు

తుగ్గలి : గుప్త నిధులు, ఇతర ఖనిజ సంపద కోసమంటూ తుగ్గలి మండలం చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం చేపట్టిన తవ్వకాలు కొనసాగుతున్నాయి. మొదట నిధి ఉందని స్వామీజీలు, గతంలో తవ్వకాలకు యత్నించిన ముఠా సభ్యుల సమాచారం మేరకు రెండు వారాల పాటు పెద్ద బండరాయి కింద తవ్వకాలు జరిపారు. అక్కడ ఇటుకలు, జంతువుల ఎముకలు, ఇనుపముక్కలు బయటపడ్డాయి. సొరంగం మాదిరిగా పడడంతో అక్కడ నిధి ఉంటుందని అందరూ భావించారు. అయితే కొద్ది దూరంలోనే బండరాయి పడడంతో వదిలేశారు. తరువాత జియాలజిస్టుల సూచనల మేరకు అధికారులు తవ్వకాల దిశ మార్చారు. వారం రోజులుగా కోట బురుజులో శోధిస్తూ ఉన్నారు. బురుజులో పెద్దపెద్ద రాళ్లు పడుతున్నా వాటిని పగులగొడుతూ తవ్వకాలు సాగిస్తున్నారు. దీంతో కోట బురుజులోనే నిధి కచ్చితంగా బయట పడుతుందా? అన్న చర్చ నడుస్తోంది. నిధివేటకు 23 రోజులు గడిచిపోయింది. ఈ కారణంగా విశేష ప్రచారం పొందిన చెన్నంపల్లి కోటలో ఎప్పుడు ఏమి బయటపడుతుందోనన్న విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తవ్వకాలను ఆర్డీఓ ఓబులేసు, తహసీల్దార్ గోపాలరావు, వీఆర్ఓ కాశీరంగస్వామి పర్యవేక్షిస్తున్నారు.

రేపు ఏకపాత్రాభినయం పోటీలు

కర్నూలు(కల్చరల్) : తిరుపతి వేంకటకవులు పాండవ విజయం నాటకం రచించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టీజీవీ కళాక్షేత్రంలో 6వ తేదీ ఉదయం 10 గంటలకు ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నారు. కృష్ణరాయబారం పద్యాలపై పోటీలుంటాయని ఆ సంస్థ అధ్యక్షుడు పత్తి ఓబులయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు కృష్ణరాయబారం నాటకంలోని కృష్ణుడు, అర్జునుడు, దుర్యోధనుడు, భీముడు, కర్ణుడి పాత్రల పద్యాలను ఎంపిక చేసుకుని ఐదింటిని పాడాల్సి ఉంటుందన్నారు. మొదటి ముగ్గురు విజేతలకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల ప్రకారం నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఆసక్తి కల్గిన కళాకారులు దరఖాస్తులను 5వ తేదీ సాయంత్రం వరకు టీజీవీ కళాక్షేత్రంలో అందజేయవచ్చన్నారు. ఇతర వివరాలకు ఫోన్(90004 93683)లో సంప్రదించాలన్నారు.

6న కృష్ణరాయబారం ప్రదర్శన: టీజీవీ కళాక్షేత్రంలో ఆరో తేదీ సాయంత్రం 6 గంటలకు తెనాలి రామలింగేశ్వరరావు బృందంచే కృష్ణరాయబారం నాటకంలోని కొన్ని దృశ్యాల ప్రదర్శన ఉంటుందని పత్తి ఓబులయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

సాయి తత్వం.. సామరస్య సందేశం



కార్యక్రమంలో పత్రీజీ, బి.వి. రెడ్డి

కర్నూలు(కల్చరల్) : శాంతి సామరస్య సందేశాన్ని అందించేది సాయి తత్వమని ప్రముఖ పారిశ్రామిక వేత్త బి.వి.రెడ్డి అన్నారు. స్థానిక రాఘవేంద్ర నగర్ కాస్మోపాలిటన్ కల్చరల్ సెంటర్‌లో ప్రారంభమైన షిర్డీ సాయినాథుని సప్తాహంలో గురువారం ఆయన సాయితత్వంపై ప్రసంగించారు. సర్వమానవ సమానత్వాన్ని ప్రబోధించేదే సాయి తత్వమని తెలిపారు. ఉదయం సాయితత్వ సప్తాహ ప్రారంభోత్సవంలో ప్రముఖ ధ్యాన గురువు పత్రీజీ పాల్గొని ధ్యాన విశిష్టతను తెలియజేశారు. అనంతరం సాయి సచ్చరిత్రలో మూడు అధ్యాయాల పారాయణం నిర్వహించారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ సప్తాహంలో ప్రతిరోజు ధ్యానం, సాయిచరిత పారాయణం ఉంటుందని బి.వి.రెడ్డి తెలిపారు.

‘ఆశ’లకు నిరాశ

- లెప్రసీ నిధులకు బ్రేక్
- క్యాంపెయిన్ పూర్తయినా అందని పారితోషికం

కర్నూలు(హాస్పిటల్):

ఆశా వర్కర్లు రెగ్యులర్ ఉద్యోగులు కాదు.. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు అంతకన్నా కాదు.. వైద్య ఆరోగ్యశాఖలో ఉపాధి కూలీలాంటి జీవితం వారిది. ఏ రోజు పనిచేస్తే ఆ రోజే వారికి పారితోషికం లెక్కకట్టి ఇస్తారు. అలాంటి వారిని కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుకోసం ఉన్నతాధికారులు ఇంటింటికి తిప్పారు. పారితోషికం ఇస్తామని చెప్పి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. నెలరోజులు దాటినా అతీగతీ లేకపోవడంతో వారు నిరాశ చెందుతున్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుకోసం ప్రభుత్వం గత నవంబర్ 13నుంచి 26 వరకు కర్నూలు, శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో ఇంటింటికి తిరిగే క్యాంపెయిన్ నిర్వహించింది. కార్యక్రమ నిర్వహణకు జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాకు రూ.74,21364 మంజూరైంది. ఇందులో ఆశ కార్యకర్తలు, మేల్ వాలంటీర్లకు అవగాహన కల్పించేందుకుకోసం రూ.3,09,900, ప్రచారం కోసం రూ.2,32,000 కేటాయించారు. ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించే ఆశా కార్యకర్తలు, మేల్ వాలంటీర్లకు రోజుకు రూ.75 చొప్పున 14రోజులకు రూ.65,07,900, ప్రింటింగ్ ఫారాల కోసం రూ.92,970, ప్రొక్యూర్‌మెంట్ లాజిస్టిక్స్ కోసం ప్రతి బృందానికి రూ.10 చొప్పున రూ.30,990, కార్యక్రమ పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో రూ.10వేలు, బ్లాక్ స్థాయిలో రూ.1,62,000, డీజిల్/పెట్రోల్ ఖర్చులకు(పర్యవేక్షణ బృందాలకు) రూ.75,600 కలిపి మొత్తంగా రూ.74,21,364 కేటాయించారు. ఈ మేరకు ఆశాలు, మేల్ వాలంటీర్లు 14 రోజులపాటు ఇంటింటికి తిరిగి దాదాపు 600కు పైగా వ్యాధిగ్రస్తులను కొత్తగా గుర్తించారు. ఇందుకోసం వారు ఆర్టీసీ బస్సులు, ఆటోల్లో సొంతంగా ఛార్జీలు పెట్టుకుని తిరిగారు.

అందని పారితోషికం..

కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు కోసం పనిచేసిన 6,198 మంది ఆశా కార్యకర్తలు, మేల్ వాలంటీర్లకు పారితోషికం కింద ఒక్కొక్కరికి రూ.1050 ప్రకారం మొత్తంగా రూ.65,07,900 ఇవ్వాల్సి ఉంది. కార్యక్రమం ముగింపు రోజునే అందించాల్సి ఉన్నా పని ఒత్తిడి పేరుతో డీఎంహెచ్ఓ, అడిషనల్ డీఎంహెచ్ఓలు.. ఫైలును ముందుకెళ్లకుండా జాప్యం చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఒకసారి చెక్కు పూర్తయినా మధ్యలో ఆపేశారు. లెప్రసి కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా అధికారుల్లో స్పందన లేదని ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హొళగుంద: స్థానిక పీహెచ్‌సీలో సమావేశమైన ఆశా కార్యకర్తలు

త్వరలో వారి అకౌంట్లకు జమ చేస్తాం..

“ఉన్నతాధికారులు విధి నిర్వహణలో బిజీగా ఉన్నందునా పారితోషికం చెల్లింపులో ఆలస్యం జరుగుతోంది. మరికొద్ది రోజుల్లో వారి బ్యాంకు ఖాతాలకే జమ చేస్తాం. -డాక్టర్ దేవసాగర్, అడిషనల్ డీఎంహెచ్ఓ(ఎయిడ్స్ అండ్ లెప్రసి)”

సీమకు పర్యాటక సొబగులు

- రూ. 80 కోట్లతో అభివృద్ధి పనులు
- జనవరిలో గండికోట... ఫిబ్రవరిలో లేపాక్షి ఫెస్టివల్స్
- టూరిజం డీవీఎం శ్యామ్‌ప్రసాద్, ఈఈ ఈశ్వరయ్య

మహానంది: రాయలసీమ పరిధిలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆ శాఖ డివిజనల్ మేనేజర్ శ్యాంప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈశ్వరయ్య తెలిపారు. ఇందులో భాగంగా మూడు జిల్లాల్లో రూ.80కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఏపీ టూరిజం యూనిట్ పరిశీలన నిమిత్తం గురువారం ఉదయం వారు మహానంది వచ్చారు. ఆలయ మాడవీధుల నిర్మాణంలో భాగంగా స్థానిక ఏపీ టూరిజం కేంద్రం వద్ద చేపడుతున్న పనులను పరిశీలించారు. జిల్లా దేవాదాయశాఖ డీఈ ఎం.శ్రీనివాసప్రసాద్‌తో పలు అంశాలపై చర్చించారు.

రూ. 48.50కోట్లతో శ్రీశైలంలో దేవస్థానం, టూరిజం సంయుక్త ఆధ్వర్యంలో ల్యాండ్ స్కేపింగ్, లైటింగ్, పంచమఠాల అభివృద్ధి, ఇతర పనులు చేపడుతున్నామన్నారు. అలాగే అహోబిలానికి సంబంధించి ఎగువ ఆలయం నుంచి జ్వాలా నర సింహస్వామి వారి సన్నిధి వరకు రోప్ వే, వసతి గృ హాల నిర్మాణానికి రూ. 10 కోట్లు మం జూరైనట్లు తెలిపారు. ఆళ్లగడ్డలో శిల్పు లు అధికంగా



మహానంది టూరిజం కేంద్రం వద్ద పనులు పరిశీలిస్తున్న డీవీఎం, ఈఈలు

ఉండటంతో రూ. 2.5కోట్లతో రాతి శిల్ప భవనం(స్కల్ప్చర్ హబ్)నిర్మించేందుకు నిర్ణయించామన్నారు. ప్రాంతీయ పర్యాటం కింద ఎల్లార్తి దర్గా, ఉరుకుందలో రూ. కోటి ప్రకారం నిధులతో వసతి గృహాల నిర్మాణం, సుంకేసుల దగ్గర రూ. 1.40 కోట్లతో సౌకర్యాల కల్పనకు సంబంధించి పనులు ప్రారంభించామన్నారు. మహానందిలో ఏపీ టూరిజం యూనిట్ అప్‌గ్రేడింగ్ కోసం కోటి రూపాయలతో ప్రతిపాదనలు పంపించామన్నారు. నంద్యాల, గార్గేయపురంలో చేపట్టిన బోటింగ్ పను లు జనవరి ఆఖరు నాటికి పూర్తి చేస్తామన్నారు. వైఎస్సార్ జిల్లా గండికోటలో రూ. 3కోట్లతో అడ్వెంచర్ యాక్టివిటీ జోన్ పనులు చేస్తున్నామన్నారు. రోప్ వే నిర్మాణానికి రూ. 7.5కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అనంతపురం జిల్లా లేపాక్షిలో ఫిబ్రవరి 20 నుంచి 22 వరకు లేపాక్షి ఫెస్టివల్ జరుగుతుందన్నారు. లేపాక్షిలో రూ. 3కోట్లతో జటాయువు థీమ్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. పెన్నా అహోబిలంలో బోటింగ్ కోసం రూ.30లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆయన వెంట ఎలక్ట్రికల్ ఏఈ నారాయణరావు, సిబ్బంది మధుమోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేంద్ర పాల్గొన్నారు.

‘ఉపాధి’ కల్పనలో ప్రభుత్వం విఫలం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేవీ నారాయణ, ఎం.నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం కార్మిక, కర్షక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..స్థానికంగా పనులు లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వలస వెళ్లిన కూలీలు ప్రమాదాల బారిన పడి మృతి చెందడం బాధాకరమన్నారు. ఆస్పరి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన హొళగుంద మండలం కొత్తపేటకు చెందిన ఏడుగురు కూలీల కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు కె.వెంకటరాముడు, ఆర్.ఈశ్వరయ్య, డి.సద్దాంహుస్సేన్, డి.రామాంజనేయులు, పి.లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం





అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు

ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం